ప్రజాశక్తి

గురువారం 28 మార్చి 2024 8 పేజీలు



ప్రకాశం



బాపట్ల

ఎస్‌పి వకుల్‌జిందాల్‌కు
డీజీపీ డిస్క్ గోల్డ్‌మెడల్

జిల్లాకు చెందిన

మరో 8 మందికి

బ్రాంజ్ డిస్క్ మెడల్



ఎస్పీ వకుల్‌జిందాల్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాష్ట్రవ్యాప్తంగా క్షేత్రస్థాయిలో శాంతి భద్రతల అమలుతో పాటు దిశ కేసులు, నేరాల నిరోధం, నేర నిరూపణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసు అధికారులకు రాష్ట్ర స్థాయిలో అవార్డులకు ఎంపిక చేశారు. ఈ మేరకు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్‌కు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డిజిపి డిస్క్ అవార్డు బంగారు మెడల్‌ను పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి అందించనున్నారు. జిల్లాకు చెందిన డిఎస్‌పి పి.శ్రీకాంత్, చుండూరు పిఎస్ ఎయస్‌ఐ జి.రాజ్‌కుమార్, వేటపాలెం పిఎస్ హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ ఖాసిం, రేపల్లె పిఎస్ ఎఎస్‌ఐ డి.మస్తాన్‌రావు, చీరాల ఒకటో పట్టణ హెడ్‌కానిస్టేబుల్ పిట్టు రామారావు, కానిస్టేబుల్ డి వీరభద్రమ్, హెడ్‌కానిస్టేబుల్ ఎం వెంకటేశ్వర్లు, షేక్ కరిముల్లా బ్రాంజ్ డిస్క్ మెడల్‌కు ఎంపికయ్యారు.

వైసిపిలో అసమ్మతుల బెడద



- టిక్కెట్లు రాని సిట్టింగులు.. మాజీ ఎమ్మెల్యేలపై నేతల దృష్టి
- ఎన్నికల కార్యక్రమాలకు దూరంగా టిక్కెట్లు రాని ఎమ్మెల్యేలు
- ఎన్నికల్లో సహకరించేలా బుజ్జగింపులు..
- సిఎం వద్దకు పిలిచి హామీలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వైసిపిలో టిక్కెట్ల పంపిణీ వ్యవహారం ముగిసింది. ఎన్నికల ప్రచారంలోకి వెళ్లారు. ముందుగా సమన్వయకర్తల పేరుతో ఎమ్మెల్యేలను కూడా పక్కనపెట్టారు. తర్వాత కొందరు సిట్టింగులను స్థానాలు మార్చారు. ఈ ప్రయోగంలో భాగంగా మంత్రులిద్దరూ కొత్త స్థానాల్లో పోటీ చేస్తున్నారు. అభ్యర్థులందరినీ ఒకేసారి జాబితాలో వెల్లడించిన సంగతి తెలిసిందే. ఒకటీరెండు స్థానాల్లో మార్పులుంటాయనే చర్చలు ఇంకా కొనసాగుతున్నాయి. టిక్కెట్లు రాని సిట్టింగులు, మాజీ ఎమ్మెల్యేలు ఆశావహులుగానే ఉన్నారు. గెలుపు దూరంగా ఉన్న అభ్యర్థులను ఇంకా మార్చుతారనే చర్చ కూడా పాలకపక్షంలో వినిపిస్తోంది.

ఇప్పుడు అసమ్మతుల బెడద తీవ్రమైంది. చాప కింద నీరుగా వైసిపిలో ఈ సమస్య అభ్యర్థులను వెంటాడుతోంది. పార్టీలో టిక్కెట్లు రాని సిట్టింగు ఎమ్మెల్యేలు ఉమ్మడి ప్రకాశం లోనే ముగ్గురు ఉన్నారు. సీనియర్ నేతలకు మొండిచేయి చూపారు. కొందరు పార్టీలు ఫిరాయించారు. మరికొందరు పార్టీలోనే ఉంటూ అసమ్మతివాదులుగా ఉన్నారు. వీరిపై ఇప్పుడు పార్టీ ముఖ్యనేతలు దృష్టి సారించారు. వారిని సముదాయించే పనిలో ఉన్నారు. ఇంకా దారికి రాని వారిని సిఎంఒకు పిలిపిస్తున్నారు. వీలైతే కీలకమైన నేతలుగా ఉన్నవారిని సిఎం జగన్‌తో భేటీలు పెట్టిస్తున్నారు. తాజాగా మాజీ మంత్రి శిద్దారాఘవరావు విషయంలో ఇదే జరిగింది. ఆయన దర్శి వైసిపి సీటు ఆశించారు. ఇవ్వనందున కొద్దికాలంగా మౌనంగా ఉన్న ఆయన తెలుగుదేశం వైపు వెళుతున్నారనే చర్చ నడుస్తున్న తరుణంలో వైసిపి నేతలు అప్రమత్తమయ్యారు. ఆయన్ను తాడేపల్లికి పిలిచారు. సిఎం జగన్‌తో భేటీ అయ్యాక ఆయన పార్టీ మారే ఆలోచన విరమించుకున్నారు. ఇంకా చాలా మంది ఇదే జాబితాలో ఉన్నారు. కందుకూరు, సంతనూతలపాడు, దర్శి ఎమ్మెల్యేలు మానుగుంట మహిధర్‌రెడ్డి, టిజెఆర్.సుధాకర్‌బాబు, మద్దిశెట్టి వేణుగోపాల్‌కు టిక్కెట్లు రాలేదు. వీళ్లంతా ఆఖరు నిమిషం వరకూ ప్రయత్నాలు చేశారు. ఇప్పుడు అక్కడ వేరే వాళ్లకు ఇచ్చారు. దీంతో సిట్టింగులు ఎన్నికల కార్యక్రమాలకు దూరంగానే ఉన్నారు. అభ్యర్థులకు సహకారం ప్రశ్నార్థకంగానే మారింది. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహిధర్‌రెడ్డిని స్వయంగా పార్టీ కీలక నేత విజయసాయిరెడ్డి కలిశారు. ఎన్నికల్లో సహకరించాలని కోరారు. అయితే మానుగుంట మాత్రం తన పని తాను చేసుకుంటూ పోతున్నారు. దర్శి, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు కూడా నియోజకవర్గాలకు దూరంగానే ఉన్నారు. అభ్యర్థులకు సహకరించడం లేదు. దర్శిలోనైతే సిట్టింగు సహకారం కూడా అక్కడ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరడం లేదు. ఆయన అక్కడ రెండుసార్లు గెలిచినందున ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో తన ప్రణాళికతోనే ఉన్నారు. మార్కాపురంలో టిక్కెట్టు ఆశించిన మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డికి చివరి నిమిషంలో ▶ 2లో

జాతీయ రహదారి ఆక్రమణ.!

- ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజల ఆందోళన
- పట్టించుకోని అధికారులు


ప్రజాశక్తి-మార్కాపురం

ఆక్రమణదారులు జాతీయ రహదారులను సైతం వదలడం లేదు. రహదారిని ఆనుకొని కట్టడాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు చోద్యం చూస్తున్నారు. ఆక్రమణలపై చర్యలు తీసుకోకపోతే వాహనాల రాకపోకల సమయంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.



జాతీయ రహదారి ఆక్రమణకు గురైన ప్రదేశం

మార్కాపురం మండల పరిధి లోని కోమటికుంట- నికరంపల్లి గ్రామాల మధ్య నూతనంగా పెట్రోల్ బంకు నిర్మాణం జరుగుతోంది. అమరావతి-అనంతపురం (544డి) ఎక్స్‌ప్రెస్ హైవే ఆనుకొని ఈ బంకు ఏర్పాటవుతోంది. బంకుకు సంబంధించిన పార్కు ఏర్పాటు కోసం జాతీయ రహదారిపైకి ఆక్రమించారు. రహదారిపై వాహనాల రాకపోకలు అధికంగా ఉంటాయి. ఏదైనా రహదారి మార్జిన్‌లో వాహనం నిలిపినా కఠిన చర్యలు ఉంటాయి. జాతీయ రహదారి ఆనుకొని పార్కు పేరుతో ఆక్రమణ జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. ఈ మార్గంలో నిత్యం పెట్రోలింగ్ నిర్వహించే పోలీస్ అధికారులు రాకపోకలు సాగిస్తుంటారు. వారు కూడా పట్టించుకోకపోవడం విమర్శలకు తావిస్తోంది. తక్షణమే చర్యలు తీసుకోని పక్షంలో జరగరాని ప్రమాదం ఏదైనా జరిగిందంటే దానికి జాతీయ రహదారికి సంబంధించిన అధికారులు.. పెట్రోలింగ్ పోలీస్ అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రజలు పేర్కొంటున్నారు.



పవన్‌ను కలిసిన ఎంపీ మాగుంట

జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్‌కల్యాణ్‌ను ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి బుధవారం మంగళగిరిలోని ఆ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంపీ వెంట యువ నేత రాఘవరెడ్డి కూడా ఉన్నారు.

- ప్రజాశక్తి, ఒంగోలు కలెక్టరేట్

దరఖాస్తులకు ఆహ్వానం

కనిగిరి : కనిగిరి ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వి.వి.రమణయ్య తెలిపారు. ఆసక్తి కలిగిన వారు ఈనెల 28 నుంచి మేనెల 22 వరకూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

20 మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-సిఎస్.పురం

మండల పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎస్ఐ ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి20 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వైసిపిలో అసమ్మతుల బెడద

(మొదటిపేజీ తరువాయి)

ఏపిఐఐసీ ఛైర్మన్ ఇచ్చారు. ఆ పదవిలో ఆయన కూర్చున్న వారం కూడా గడవకముందే కోడ్ వచ్చింది. ఆయన అసంతృప్తిగానే ఉన్నారు. ఇదే స్థానంలో టిక్కెట్టు ఆశించిన మరో యువ నేత పెద్దిరెడ్డి సూర్యప్రకాష్‌రెడ్డి మరో అడుగుముందుకు వేసి పార్టీకి రాజీనామా చేశారు. ఇంకా కనిగిరి టిక్కెట్టు ఆశించిన కదిరి బాబూరావు కూడా వైసిపిలో చేరినందున ఏ ప్రయోజనం లేదనే భావనలో ఉన్నారు. బాలకృష్ణకు చిన్ననాటి మిత్రుడైన ఆయన తెలుగుదేశంలో చేరే యోచనలో ఉన్నారని సమాచారం. అద్దంకిలో టిక్కెట్టు రాని బాచిన కృష్ణచైతన్య తెలుగుదేశంలో చేరిపోయారు. చీరాలలో టిక్కెట్టు కోసం ప్రయత్నించిన ఎమ్మెల్సీ పోతుల సునీత కూడా అసంతృప్తిగానే ఉన్నారు. చీరాల్లో అవకాశం లేనందున సమీపంలోని నియోజకవర్గాల్లో అవకాశం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వినికిడి. పర్చూరు ఇన్‌ఛార్జిగా కొద్ది రోజులు చేసిన ఆమంచి కృష్ణమోహన్‌ను చివరిలో తప్పించారు. ఆయన ప్రస్తుతం చీరాలపై దృష్టి సారించారు. అక్కడ వైసిపి అభ్యర్థికి, ఆయనకూ మద్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది. ఇక్కడ ఎన్నికల్లో వైసిపి అభ్యర్థికి ఆయన సహకారం ప్రశ్నార్థకమే. ఈ విషయం కూడా బహిరంగ రహస్యమే. వీరందరినీ బుజ్జగించే పనిలో పార్లమెంటు అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి ఉన్నారు. సీనియర్ నేత బాలినేని శ్రీనివాసరెడ్డి కారణాలేమైనా బయట నియోజకవర్గాల్లో పెద్ద జోక్యం చేసుకోవడం లేదు. ఆయన కేవలం ఒంగోలు నియోజకవర్గానికే పరిమిత మయ్యారు. జిల్లాలో ఇతర ప్రాంతాలకు వెళ్లడం లేదు. మంత్రులు ఇద్దరూ కొత్త నియోజకవర్గాల్లో పోటీలో ఉన్నందున అక్కడ పార్టీలో చిక్కుముడులను విప్పుకోవడానికే సతమతమవుతున్నారు. ఎన్నికల్లో ఓట్లు సంపాదించుకునే దాని కన్నా పార్టీల్లో వర్గాలను ఒకతాటి పైకి తేవడమే ఇప్పుడు అభ్యర్థులకు పెద్ద సవాలుగా మారింది.

వైసిపిలో చేరిక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

పుల్లలచెరువు మండలం ఆర్ ఉమ్మడివరం గ్రామానికి చెందిన పలువురు బుధవారం వైసిపిలో చేరారు. వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తాటిపర్తి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వారు పార్టీలో చేరారు. చంద్రశేఖర్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి వాగ్యా నాయక్, రోశిరెడ్డి, వంకాయలపాటి మంత్రయ్య తదితరులు పాల్గొన్నారు.

గిద్దలూరులో..

గిద్దలూరు : కంభం మండలం కందులాపురం గ్రామానికి చెందిన 20 విశ్వబ్రాహ్మణుల కుటుంబాలు బుధవారం వైసిపిలో చేరారు. వైసిపి గిద్దలూరు నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మార్కాపురం ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరణం వెంకటేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

కరణం వెంకటేష్‌కు సన్మానం

ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వైసిపి చీరాల నియోజక వర్గ అభ్యర్థి కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభివద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్యులు ముఖ్య నాయకులు వెంకటేష్ బాబును జీడిపప్పు గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిముత్తు కుమరన్, వల్లంపట్ల మురళీకష్ణమూర్తి, చుండూరి వెంకట రమణారావు, ఊటుకూరి కోటి స్వామి గుప్తా, ఆత్మకూరి సురేష్, కోడూరి రామకష్ణ, కొత్త శ్రీనివాసరావు, యోనిశెట్టి దివాకర్, యోనిశెట్టి భార్గవి, చుండూరి గాయత్రి, శనగం కష్ణ మోహన్, వంకా శ్రీనివాసరావు,ప్రత్తి పార్థసారథి, దోగుపర్తి బాలకష్ణ, చాదెళ్ళ సురేష్ బాబు, పొన్నూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

టిడిపిలో చేరిక

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం మండలం వీరభద్రాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని యల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన 25 కుటుంబాల వారు బుధవారం టిడిపిలో చేరారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు సమక్షంలో వారు చేరారు. ఎరిక్షన్ బాబు వారికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చేకూరి సుబ్బారావు, మండల ప్రధాన కార్యదర్శి బోడా చెన్న వీరయ్య, నాయకులు చిట్టేల వెంగళరెడ్డి, మంత్రూ నాయక్, ఆదిరెడ్డి, చెవుల అంజయ్య, కె భాస్కర్, వెంకట కోటయ్య పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-టంగుటూరు

అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన టంగుటూరులో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ ఎ. నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం.. టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామానికి చెందిన గడ్డం శ్రీనివాసరావు టంగుటూరు వచ్చి పరిమితికి మించి మద్యం బాటిళ్లు తీసుకొని వెళ్తున్నాడు. ఈ నేపథ్యంలో టంగుటూరు ఎస్ఐ నాగేశ్వరరావుకు అందిన సమాచారం మేరకు శ్రీనివాసరావును అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 10 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

అర్ధవీడు : అక్రమంగా మద్యం తరలిస్తున్న ఓ కారును స్వాధీనం చేసుకొని అందులో తరలిస్తున్న 288 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు సెబ్ డిఎస్‌పి దుర్గా ప్రసాద్ తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సెబ్ డిఎస్‌పి వివరాలు వెల్లడించారు. దుర్గా ప్రసాద్ కథనం ప్రకారం... అర్ధవీడు మండలం కాకర్ల గ్రామంలోని ప్రభుత్వ మద్యం షాపులో పనిచేస్తున్న సూపర్ వైజర్ కొప్పుల వెంకట రమేష్, వాచ్‌మెన్ దార్ల అనిల్, యాచవరం గ్రామానికి చెందిన బెల్ట్ షాప్ నిర్వాహకుడు యామ చిన్న వెంకటేశ్వర్లు కారులో మద్యం తరలిస్తున్నారు. ఈ క్రమంలో సెబ్ పోలీసులు దాడులు నిర్వహించిన మద్యం తరలిస్తున్న కారును స్వాధీనం చేసుకున్నారు. కారులో ఉన్న కొప్పుల వెంకట రమేష్, దార్ల అనిల్ అదుపులోకి తీసుకున్నారు. చిన్న వెంకటేశ్వర్లు పరారీ అయ్యాడు. ఈ సమావేశంలో సెబ్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెంలో సిఐ రాములు నాయక్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినిగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించే వారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు పోలీసు కవాతు నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలు ఎవరు కూడా ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొండపి : మండల పరిధిలోని పెట్లూరు, పెదకండ్లగుంట, కొండపి గ్రామాల్లో కొండపి సర్కిల్ సిఐ వై.పాండురంగారావు ఆధ్వర్యంలో సిఆర్‌పిఎఫ్ , సివిల్, స్పెషల్ పార్టీ పోలీసులు బుధవారం కవాత్తు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ పాండురంగారావు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున ప్రజలు నిబంధనలకు లోబడి వ్యవహరించాలన్నారు. ఎవరైనా వివాదాలు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొన్నలూరు, మర్రిపూడి, కొండపి పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

'ఇపిఎఫ్'పై అవగాహన

ప్రజాశక్తి వేటపాలెం

ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ సిబ్బంది ఆధ్వర్యంలో నిధి ఆఫ్ కెనిఖత్ 2.0 (పి.యఫ్ చందాదారుల సమస్యల అవగాహన పరిష్కార ం) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ వనమా రామకష్ణారావు, కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు తెలిపారు. ఈ సందర్భ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఆఫీసర్ సమ్మయ్య పిఎఫ్ చందాదారులకు ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ యాక్ట్ 1952 గురించి వివరించారు. పిఎఫ్ కట్టటం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రధాన అధ్యాపకుడు మొయిద వేణు గోపాల రావు, పిఎఫ్ కమిషనర్ సతీష్ కుమార్, గుంటూరు ఇపిఎఫ్ కార్యాలయ సిబ్బంది, కళాశాల వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

పొగాకు బేళ్ల అమ్మకం

ప్రజాశక్తి-కొండపి

కొండపి పొగాకు వేలం కేంద్రానికి చతుకుపాడు, కె.అగ్రహారం, మూగచింతల, గుర్రపడియ, నెన్నూరుపాడు గ్రామాలకు చెందిన రైతులు 929 పొగాకు బేళ్లను అమ్మకానికి తెచ్చారు. అందులో 729 బేళ్లుఅమ్ముడు పోయాయి. వివిధ కారణాల 200 బేళ్లను తిరస్కరించారు. కిలో పొగాకు అత్యధిక ధర రూ.232, అత్యల్ప ధర రూ.220, సరాసరి ధర కిలోరూ.228.61పైసలు పలికింది.

వేలం ప్రకటన

మహారాజశ్రీ పర్చూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.NO: 16/2017 IN O.S.NO: 322/2016

BETWEEN :-

పటాన్ బాజీఖాన్ .......D.H.R

V/s

పటాన్ బాబు ఖాన్ (Died) & వగైరాలు ....J.D.Rs.

పై నంబరు EPలో JDR అయిన పటాన్ బాబు ఖాన్ నుండి డిక్రీ బాకీ వసూలు నిమిత్తం EP దాఖలు చేయగ, సదరు EP పెండింగ్ లో వుండగా JDR అయిన పటాన్ బాబు ఖాన్ చనిపోయినందున, దరిమిలా వారి వారసులకు కోర్టు ద్వారా సమనులు పంపగా, సమనులు తీసుకుని కోర్టుకు హాజరు కానందున వారిని శ్రీ కోర్టు వారు Exparte చేసి వేలముకు ఆర్డర్ వేసియున్నారు. JDRs తాలూకా షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారు 15-04-2024 తేదీన ఉదయం గం. 10-30 ని.లకు వేలము వేయుదురు. కావున పాటలో పాల్గొనదలచినవారు శ్రీ కోర్టు వారు విధించు షరతులకు లోబడి వేలము పాటలో పాడుకొనవచ్చును. సదరు ఆస్తి పై ఎటువంటి అన్యాక్రాంతములు లేవు.

షెడ్యూలు

అయిటం నంబర్ :1 : అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు1/2 షేర్ i. e., య.1-01 1/2 సెంట్స్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య.2-03 సెంట్లలో, R.S.NO: 321/4 పావులూరు గ్రామ పంచాయతీలో- ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లాలో యున్న- ఈ దిగువ హద్దుల మధ్య యున్న భూమి :

తూర్పు : కొమ్మారెడ్డి వెంకటేశ్వర్లు భూమి హద్దు-393 లింకులు
దక్షిణము : బొట్టు ఆంజనేయులు భూమి హద్దు-508 లింకులు
పడమర : వజ్రాల కృష్ణారెడ్డి భూమి హద్దు-449 లింకులు
ఉత్తరము : కొమ్మారెడ్డి చెంచిరెడ్డి భూమి హద్దు- 456 లింకులు

అయిటం నంబర్ : 2 : అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు1/2 షేర్ i.e., య.1-00 సెంట్స్ ఆఫ్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య. 2-00 సెంట్లలో, R.S.NO: 305/12 A1- పావులూరు గ్రామ పంచాయతీలో- ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లాలో యున్న- ఈ దిగువ హద్దుల మధ్య యున్న భూమి :

తూర్పు : చందలూరు రోడ్డు హద్దు -315 లింకులు
దక్షిణము : శంకా పర్వతవర్ధనమ్మ భూమి హద్దు-635 లింకులు
పడమర : మద్దులూరి ప్రసాద రావు భూమి హద్దు-315 లింకులు
ఉత్తరము : భవనం నాగిరెడ్డి భూమి హద్దు-635 లింకులు

అయిటం నంబర్ : 3 : అన్ డివైడెడ్ అండ్ అన్ స్పెసిఫైడు 1/2 షేర్ i. e., య. 1-27 1/2 సెంట్స్ ఆఫ్ అగ్రికల్చరల్ డ్రై లాండ్ మొత్తము విస్తీర్ణము య 2-55 సెంట్లలో, R.S.NO: 340/1 -పావులూరు గ్రామ పంచాయతీలో - ఇంకొల్లు మండలము, పాత ప్రకాశం జిల్లా, ప్రస్తుతం బాపట్ల జిల్లా లో యున్న- ఈ దిగువ హద్దుల మధ్య యున్న భూమి

తూర్పు : గుమ్మడపు గోపాల రావు & ఇతరులు భూమి హద్దు
దక్షిణము : గుమ్మడపు గోపాల రావు భూమి హద్దు
పడమర : గుమ్మడపు గోపాల రావు & ఇతరులు భూమి హద్దు
ఉత్తరము : పిచ్చిరెడ్డి భూమి హద్దు.

DHR విలువ : ఎకరం విలువ రూ. 5,00,000/-
3 అయిటంలు కలిపి రూ.16,50,000/-

ఫీల్డ్ అసిస్టెంట్ విలువ (అమీనా విలువ) :
ఒక్కొక్క అయిటం విలువ రూ. 2,00,000/- వేలము తేదీ : 15-04-2024
3 అయిటంలు కలిపి రూ 6,00,000/- ఫర్దర్ హియరింగ్ తేదీ: 22-04-2024

పర్చూరు
తేదీ : **25-03-2024**

// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము //

గోరంట్ల బసవయ్య (Cell NO: 9491921030)
సజ్జా శ్రీనివాసరావు (Cell NO: 8125353695)
నీలి కస్తూరినాథ్ (Cell NO: 9848099398)
DHR తరపు న్యాయవాదులు, చీరాల & పర్చూరు.

శ్రీ దరిశి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

IP No: 20/2018

నందూరి కోటాచారి... పిటీషనర్
Vs
సూరే అనంత వెంకట సుబ్బారావు వగైరా ... రెస్పాండెంట్లు

To
R29, తుంపర సంజీవ **S/o.** లక్ష్మీనారాయణ, డోర్ నెం.17-88, వీవర్సు కాలని, మెయిన్ రోడ్, చీమకుర్తి గ్రామం, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా.

పై నెంబరు పిటీషనరు, పిటిషనులో పరిహారము కోరి మీపై పిటిషను దాఖలు చేసి ఉన్నాడు. కనుక ఏమైన ఆక్షేపణలు ఉన్నచో తేది.01-05-2024 ది ఉదయం గం॥10.30ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరై తెలుపుకొనవలెను. లేకున్న మీకు పరోక్షముగా తీర్మాణం కాబడును.

వాయిదా తేది : 01-05-2024

వడ్డమాని శ్రీనివాసశాస్త్రి
అడ్వకేట్, దరిశి,
సెల్ :94401 09385

దరిశి
తేది : 26-03-2024

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR AT ONGOLE, PRAKASAM DISTRICT
Arbitration Claim Petition No.51/2023

M/s. Shri Ram Chits (P) Limited, Ongole-I Branch Rep. by its Branch Manager cum Foreman ... Disputant
Vs
Yannabathina Neeraja and Others ... Opponents

Notice

To,
3rd Opponent is **Jammu Ravi,** S/o. **Venkateswarlu,** Aged about 31 years, Hindu, R/o:D.No.6-57/A, Avulavari Palem (V), Somaraju palli Post, Singaraya konda Mandal-523101.

5th Opponent is **Chtraw Mahindra,** S/o. **Sanyasi Raju,** Aged about 44 years, Hindu, C/o : Jammu Ravi, Avulavari Palem(V), Somarajupalli Post, Singaraya konda Mandal-523101.

7th Opponent is **Upputuri Naga Raju,** S/o. **Venkata Subbaiah,** Aged about 59 years, Hindu, DSP-5091, O/o. Dist Police Office, Ongole.

Whereas the above named disputant has instituted a claim for Recovery of **Rs.7,29,558/- (Rupees Seven lakh twenty nine thousand five hundred and fifty eight only)** against you, you are hereby Summoned/Notice to appear in this Tribunal (Deputy Registrar of Chits) in person on **16-04-2024** at O/o Deputy Registrar Of Chits at Ongole, **10.30 A.M.** in the forenoon, to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of your defense. Take notice that, in default of your appearance on the day before mentioned, the claim will be heard and determined in your absence.

DEPUTY REGISTRAR OF CHITS, ONGOLE, PRAKASAM DIST.

తాగునీటిపై యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి - మార్కాపురం

తాగు నీటి కొరత లేకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి కోరారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్, రబీ రెండు సీజన్లలోనూ తక్కువ వర్షపాతం నమోదైనదని తెలిపారు. ఫలితంగా భూగర్భ జలాలు అడుగంటి నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. సాగర్ జలాల కేటాయింపు కూడా తగ్గిందని తెలిపారు. గత ఏడాది జిల్లాలో 220గ్రామాల్లో తాగు నీటి కొరత ఏర్పడిందని తెలిపారు. ప్రభుత్వం టాంకర్ల ద్వారా నీరు సరఫరా చేశారని గుర్తు చేశారు. టాంకర్ ఆపరేటర్లకు సుమారు రూ.90 కోట్ల బకాయిలు నేటికి వున్నాయని తెలిపారు. ఈ ఏడాది వేసవి ఎండలు ముందుగానే వచ్చాయని అన్నారు. త్రాగు నీటి కొరత ఏర్పడి బెస్తవారిపేట, పెద దోర్నాల, కొనకలమిట్ల, కనిగిరి మండలాల్లో ప్రజలు ఖాళీ బిందెలతో రోడ్లపై ధర్నాలకు దిగారని అన్నారు. జిల్లాలో సాగర్ నీటి ద్వారా నింపాల్సిన సమ్మర్ స్టోరేజ్ టాంకులు, చెరువులు ఉన్నాయని అన్నారు. వీటిని జూన్ వరకు అవసరమైన నీటితో నింపాలని కోరారు. రక్షిత మంచినీటి పథకాలకు అవసరమైన రిపేర్లు చేయాలని కోరారు. అవసరమైన సిబ్బందిని నియమించాలని కోరారు. తాగునీటి పథకాల నిర్వహణ మెరుగుపర్చాలని అన్నారు. చేతి పంపులు మరమ్మత్తులు చేయాలని అన్నారు. 12మండలాల్లో త్రాగు నీటి కొరత ఉన్నట్లు తెలుస్తున్నదని తెలిపారు. 108గ్రామాల ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నట్లు గణాంకాలు చెబుతున్నాయని తెలిపారు. అధికారులు జిల్లాలో త్రాగు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు.



గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్న పోలీసు బలగాలు

ప్రశాంత వాతావరణం ఉండాలి

ప్రజాశక్తి - శింగరాయకొండ

సార్వత్రిక ఎన్నికలకు గ్రామీణ ప్రాంతాల్లో అందరూ ప్రశాంతత వాతావరణం ఉండేలా చూసుకోవాలని సిఐ దాచేపల్లి రంగనాథ్ అన్నారు. మండలంలోని ఊళ్లపాలెం గ్రామ పంచాయతీ తోపాటు బింగినపల్లి పంచాయతీలోని పెద్దనబోయినవారిపాలెంలో బిఎస్ఎఫ్ ఫోర్స్ ద్వారా బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో మంచి వాతావరణమే ఉండాలని, ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూడాలని కోరారు. ఒకరికొకరు వ్యక్తిగత దూషణలు చేసుకొని ఇబ్బందులు పడుద్దన్నారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగే విధంగా చూసుకోవాలని సూచించారు. వీరి వెంట ఎస్సై టి శ్రీరామ్ ఉన్నారు.



ఫ్లెక్సీలు తొలగించిన ట్యాంకర్లతో నీటి సరఫరా సరఫరా

వైసిపి ట్యాంకర్లపై ఫ్లెక్సీల తొలగింపు

ప్రజాశక్తి - పొదిలి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ ప్రజల అవసరాలను సొమ్ము చేసుకునేందుకు అధికార వైసిపి నాయకులు ఆఘమేఘాల మీద తమ ఫ్లెక్సీలు పెట్టుకుని మరీ ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేస్తున్న విషయంపై మీడియాలో రావడంతో అప్రమత్తమైన నాయకులు వాటిని తొలగించారు. నీటి ఎద్దడితో ఎక్కడ అధికార వైసిపిపై ప్రజలు వ్యతిరేకత పెంచుకుంటారో అనే భయంతో ఎన్నికల్లో ఓట్లు పోతాయనే భయంతో ట్యాంకర్లు ఏర్పాటు చేసిన ట్యాంకర్లపై నాయకుల పేర్లు ఉన్న ఫ్లెక్సీలను తొలగించి నీటిని అందిస్తున్నారు.

తక్కువ ఖర్చుతో వరిలో అధిక దిగుబడులు

ప్రజాశక్తి - బాపట్ల



వెదవరి సాగుపై కరపత్రాల ఆవిష్కరణ

తక్కువ ఖర్చుతో వరిలో అధిక దిగుబడులు సాధించేందుకు రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ వి శ్రీనివాసరావు అన్నారు. వ్యవసాయ క్షేత్రంలో రైతు స్థాయిలో నాణ్యమైన వరి విత్తనోత్పత్తి అనే అంశంపై బుధవారం జరిగిన ఒక రోజు శిక్షణలో ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడారు. తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ వరిలో అధిక ఉత్పాదకతను సాధించేందుకు రైతులు కృషి చేయాలని అన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడిని సాధించే వ్యవసాయ విధానాన్ని అనుసరిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని రైతులకు సూచనలు చేశారు. బాపట్ల వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త బి కృష్ణవేణికృష్ణా మండలంలో సాగు చేసుకోదగిన, అధిక దిగుబడినిచ్చే వరి వంగడాల గురించి తెలిపారు. సేద్య విభాగాధిపతి కె చంద్రశేఖర్ వరిలో సాగు నీటి యాజమాన్య పద్ధతులను వివరించారు. కళాశాల క్షేత్ర ప్రధాన శాస్త్రవేత్త ఎస్ ప్రతిభశ్రీ వరిలో పోషకాల యాజమాన్యం, కలుపు నివారణకు అనుసరించాల్సిన పద్ధతులు వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థాన సీనియర్ శాస్త్రవేత్త ఎన్ సాంబశివరావు వరిలో వచ్చే చీడ పీడల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. విత్తన ఎంపికలు, రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల క్షేత్ర శాస్త్రవేత్త టి హరిత రైతులకు అవగాహన కల్పించారు. రైతుల సౌకర్యార్థం వెదవరిలో యాజమాన్య పద్ధతులు అంశంపై కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో ఫారం మేనేజర్లు కె వెంకటేశ్వర్లు, బి కృష్ణవేణి, జి కిరణ్మయి, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

మరో అతిసార కేసు నమోదు

రోగులను పరామర్శించిన ఆర్‌డి శోభారాణి

ప్రజాశక్తి - బాపట్ల

తూర్పు పిన్నిబోయినవారిపాలెంలో మరో అతిసార కేసు నమోదైంది. బుధవారం గ్రామంలో అస్వస్థతకు గురై కర్లపాలెం ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ శోభారాణి పరామర్శించారు. చికిత్స పొందుతున్న బాధితుల ఆరోగ్య పరిస్థితిని ఆమె పరిశీలించారు. అనంతరం తూర్పు పిన్నిబోయినవారిపాలెం గ్రామాన్ని సందర్శించారు. అక్కడ పరిసరాలను పరిశీలించారు. విధుల్లో ఉన్న అప్పికట్ల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఉస్మాన్‌తో ఆమె మాట్లాడారు. అక్కడి పరిస్థితులపై పలువురు గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. గ్రామాన్ని సందర్శించిన ఆర్డీఓ గంధం రవీందర్, ఈఓఆర్‌డి పులి శరత్ బాబు, రెవిన్యూ, పంచాయతీరాజ్ సిబ్బందితో గ్రామంలో పరిసరాల పరిశుభ్రత, ఇతర అంశాలను పరిశీలించారు. మరుగుదొడ్ల సమీపంలోని చేతిపంపులను తాత్కాలికంగా మూసేయించారు. గ్రామంలో వైద్య శిబిరం కొనసాగుతోంది. నీటి నమూనాలను సేకరించి పరీక్షకు పంపారు. గుంటూరు రీజినల్ లేబొరేటరీ సివిల్ సర్జన్, బ్యాక్టీరియా లజిస్ట్ డాక్టర్ జి శోభారాణి ఆధ్వర్యంలో టెక్నికల్ నిపుణులు, సీనియర్ వాటర్ అనలిస్ట్ వినుకొండ రాజారావు పర్యవేక్షణలో నీటి నమూనాలు సేకరించి ల్యాబొరేటరీకి పంపారు. కార్యక్రమంలో రీజినల్ లేబొరేటరీ సిబ్బంది శాంపిల్ టేకర్ శివకుమార్, కె వాణి, టెక్నీషియన్ రామకృష్ణ, అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి ప్రభాకరరావు, జిల్లా ఫుడ్ ఇన్స్‌పెక్టర్ దేవరాజ్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రత్నశేఖర్ పాల్గొన్నారు.



చేతినీటిపంపులను పరిశీలిస్తున్న ఆర్డీఓ రవీందర్

మండుటెండలో మంచినీటి కోసం అవస్థలు

ప్రజాశక్తి - పొదిలి



విశ్వనాథపురం కుళాయి వద్ద మండుటెండలో వృద్ధులు, మహిళలు

పట్టణంలో రోజురోజుకు మంచినీటి ఎద్దడి ముంచుకొస్తోంది. మండలంలోని వివిధ గ్రామాలతో పాటు పట్టణంలో నాయకులు ఏర్పాటు చేసిన ట్యాంకర్లతో వాడుక నీరుకు తాత్కాలికంగా కొరత తీరినప్పటికీ మంచినీటి సమస్య రోజురోజుకు తీవ్రంగా మారుతూ దిన దిన గండంగా మారింది. సాగర్ నీరు సరఫరా నిలిచిపోవడంతో గుక్కెడు మంచినీటి కోసం పట్టణ ప్రజలతో పాటు గ్రామాల నుండి వృద్ధులు, మహిళలు పట్టణంలోని శివాలయం ఎదురుగా ఉన్న సంప్, విశ్వనాథపురం కెనరా బ్యాంకు వద్ద ఉన్న ప్రధాన పైపులైన్ కుళాయి వద్ద బారులు తీరుతున్నారు. సంప్ వద్ద అపరాత్రి, అర్ధరాత్రి తేడాలేకుండా నీటి కోసం ప్రజలు తరలివస్తున్నారు. రాబోవు వేసవిలో నీటి ఎద్దడిని తట్టుకునేందుకు వచ్చే నెల 8నుండి సాగర్ జలాలు విడుదల చేస్తామని జిల్లా ఉన్నతాధికారులు ప్రకటిస్తున్నప్పటికీ అవి ఎంత వరకు తమకు అందుతాయో అనే అనుమానం స్థానికులు వ్యక్తం చేస్తున్నారు. పొదిలి పట్టణానికి దర్శి సమీపంలోని సమ్మర్ స్టోరేజ్ ట్యాంకర్ నుండి నీరు సరఫరా కావాల్సి ఉండగా అది సక్రమంగా జరగడం లేదు. త్రాగునీటికి తగినంత నీరు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నప్పటికీ నిర్వహణలో నిర్లక్ష్యం, అధికారులు, కాంట్రాక్టర్ల సమన్వయ లోపంతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పొదిలి పట్టణంతో పాటు గ్రామాలకు త్రాగునీరు అందించే పైప్లైన్లు దాదాపు మూలన పడ్డాయి. దర్శి నుండి పొదిలికి వచ్చే ప్రధాన పైప్ లైన్ మినహా మిగిలినవన్నీ శిథిలావస్థలో ఉన్నాయి. పొదిలికి కూడా రెగ్యులర్‌గా నీరు రాకపోవడంతో సుమారు 40వేల జనాభా ఉన్న పొదిలి నగర పంచాయతీతో పాటు వివిధ గ్రామాల ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎన్నికల పనుల్లో బిజీగా ఉన్న అధికారులు త్రాగునీటి సమస్యపై కేవలం మొక్కుబడిగా సమీక్షలు నిర్వహించినా మధ్యలో దుర్వినియోగం జరుగుతోందనే చర్చ జరుగుతోంది. గత ఎన్నికలకు ఏడాది ముందు పొదిలికి వచ్చిన జగన్ తాను అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో పెద్ద చెరువును ఎస్ఎస్ ట్యాంకుగా మార్చి సాగర్‌నీరు తెస్తానని ఇచ్చిన హామీ అమలు జరిగి ఉంటే నేడు తమకు తాగునీటి సమస్య లేకుండా ఉండేదని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు.



రైతులతో మాట్లాడుతున్న సెర్ప్ ప్రాజెక్ట్ అధికారి దివ్య జ్యోతి

రైతులే వ్యాపారులుగా మారే అవకాశం

ప్రజాశక్తి - ఇంకొల్లు

రైతులు ఫార్మర్స్ ప్రొడ్యూసర్స్ కంపెనీ లిమిటెడ్ సెంటర్లు ఏర్పాటు చేసుకొని అందులో సభ్యులుగా, షేర్ హోల్డర్లుగా చేరటం వలన నాబార్డు ద్వారా కలిగే వివిధ ప్రయోజనాలు ఉపయోగించుకోవచ్చని బాపట్లకు చెందిన సెర్ప్ సేవా సంస్థ లీడ్ ప్రాజెక్టు అధికారి ఎ దివ్యజ్యోతి అన్నారు. స్థానిక శివాలయం వెనుక వీధిలోని ఇంకొల్లు సంరక్షణ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతులతో వివిధ కీలక అంశాలు చర్చించారు. రైతులే స్వయంగా వ్యాపారులుగా ఎదిగి వ్యవసాయానికి అవసరమైన క్రిమిసంహారక మందులు, ఎరువులు, యంత్ర పరికరాలు, ఇతర వినియోగ వస్తువుల కొనుగోలు, వ్యవసాయ అనుబంధ ఉత్పత్తులను అమ్ముకోవడం, కొనడంలో రైతులకు స్వప్రయోజనం కలిగే విధంగా ఈ కేంద్రాలను నా బార్డ్ ఆధ్వర్యంలో సెర్ప్ సంస్థ ద్వారా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. రైతుల ఎఫ్‌ఈసిఎల్ కేంద్రాలకు మూడేళ్లపాటు సెర్ప్ సంస్థ మౌలిక వసతులు కల్పించడంతో పాటుకొంత ఆర్థిక తోడ్పాటులో సహాయపడుతుందని తెలిపారు. అనంతరం రైతులే స్వయం సమృద్ధిగా ఎదిగేటట్లు చేస్తుందని తెలిపారు. రైతు ఉత్పత్తులు రైతులే అమ్ముకునే విధంగా కొనుగోలు సంస్థతో నిర్వహిస్తామని అన్నారు. వ్యవసాయ రంగ అనుబంధ పరిశ్రమల ఏర్పాటుకు నాబార్డ్ ద్వారా రాయితీలు బ్యాంకుల ద్వారా పొందే సౌకర్యం ఈ కేంద్రాలకు ఉంటుందని వివరించారు. బోర్డులో దాదాపు 300మందికిపైగా రైతులను సభ్యులుగా చేర్చుకోవటం, షేర్ క్యాపిటల్ కట్టించుకోవడం తప్పనిసరని అన్నారు. బోర్డు సభ్యులు, రైతుల అనుమానాలను, ఎదురయ్యే సమస్యలను ప్రశ్నించగా సమాధానం తెలిపారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ భార్గవ, బోర్డు ఎండి ఎం శ్రీనివాసబాబు, కార్యదర్శి గంట మంజుష, నార్నె శ్రీనివాసరావు, బాచిన శ్రీనివాసరావు, బాచిన వీరయ్య, కరి శివయ్య, గంట అనిల్, జాగర్లమూడి ప్రసాద్, రావి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తనయుల ప్రచారం

ప్రజాశక్తి - పొదిలి

మార్కాపురం నియోజకవర్గంలో ప్రధాన పోటీలో ఉన్న అన్నా వెంకట రాంబాబు, కందుల నారాయణరెడ్డి గెలుపుకోసం వారి తనయులు ఇంచుమించు పోరాటం చేస్తున్నారు. అనూహ్య పరిణామాల నేపథ్యంలో గిద్దలూరు ఎమ్మెల్యేగా ఉన్న రాంబాబు ఇక్కడ అధికార పార్టీ తరుపున పోటీలోకి రావడంతో గెలుపు కోసం పోటాపోటీ ప్రచారం జరుగుతోంది. గత వారం 10 రోజులుగా అన్నా రాంబాబు కుమారుడు కృష్ణ చైతన్య, కందుల నారాయణరెడ్డి కుమారుడు విగ్నేష్‌రెడ్డి నగర పంచాయతీని పోటాపోటీగా జల్లెడ పడుతున్నారు. ప్రతి రోజు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తు తమ తండ్రులను గెలిపించాలని ఓట్లకోసం ప్రజలు అభ్యర్థిస్తున్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా తమ తండ్రుల గెలుపు కోసం కష్టపడుతున్నారు. ఇద్దరి మధ్య జోరుగా సాగుతున్న ఇంటింటి ప్రచారంలో టిడిపి, వైసిపి నాయకులు భారీగా పాల్గొంటున్నారు. దీంతో పట్టణంలో పోటా పోటీగా ఓటర్లు వారికి స్వాగతం పలుకుతున్నారు. ఇద్దరు యువకులు పోటీలు పడి ప్రతి ఓటరును, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారిని అనుకరిస్తూ కష్టాలు పడుతున్నారు. తన తండ్రుల కోసం తనయులు చేస్తున్న ప్రచారం చూస్తుంటే వారే పోటీలో ఉన్నారా అనే విధంగా ప్రచారం సాగిస్తుండటం గమనార్హం. ఎన్నికలు సమీపించే కొద్ది ప్రచారంలో కొత్త విషయాలు ఎన్ని చూడాల్సి వస్తుందో... ఓటర్లు ఎన్నికల్లో ఎవరికి ఎలాంటి ఫలితం ఇస్తారో వేచి చూడాల్సి ఉంది.

వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ



చెక్‌పోస్టులో పరిశీలిస్తున్న జేసీ గోపాల కృష్ణ

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. నాగులుప్ప లపాడులో 216 జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన వాహనాల తనిఖీ చెక్ పోస్టును బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ వాహనాల తనిఖీల వివరాలను ఎప్పటికప్పుడు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. వీడియో రికార్డింగ్ నమోదు చేయాలన్నారు. ప్రజా ప్రతినిధుల వాహనాలకూ ఎలాంటి మినహాయింపులు లేవని, వారి వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. రూ.50 వేలకు మించి ఎక్కువ నగదును ఆధారాలు లేకుండా తరలించరాదని స్పష్టం చేశారు. ఆర్‌టిసి బస్సులు ,ప్రభుత్వ వాహనాలపై ఎలాంటి అనుమానం కలిగిన తక్షణమే తనిఖీలు చేపట్టాలని సూచించారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నగదు, అక్రమ మద్యం, తరలింపును అడ్డుకునేందుకు వాహనాల తనిఖీ చెక్ పోస్టులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి చెక్ పోస్ట్ వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు ఎ.శ్రీనివాసరావు, రూరల్ సిఐ టిఎక్స్.అజయ్ కుమార్, ఎస్ఐ బ్రహ్మనాయుడు, రెవెన్యూ ,పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ

సబ్ జైలులో తనిఖీ

ప్రజాశక్తి - గిద్దలూరు

గిద్దలూరు సబ్ జైలును అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరీ సారా ధానమ్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖైదీలతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. వైద్య సేవలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కేసులలో న్యాయవాదిని నియమించు కొనేందుకు ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత న్యాయసహాయం అందిస్తామని తెలిపారు. న్యాయ వ్యవస్థలో వస్తున్న నూతన మార్పులను, విచారణ విధానాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్యానల్ న్యాయవాది చల్లగాలి పోలయ్య, జైలు సూపరింటెండెంట్ యు. లింగారెడ్డి, పారా లీగల్ వాలంటీరు అద్దంకి మధుసూదనరావు, జైలు సిబ్బంది, ఖైదీలు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్లు

7న క్విజ్ పోటీలు

ప్రజాశక్తి-ఒంగోలు

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఒంగోలులోని ప్రభుత్వ వైద్యకళాశాలలో ఇండియన్ పబ్లిక్ హెల్త్ అసోసియేషన్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ సోషల్ ప్రివెంటివ్ మెడిసన్ ఆంధ్రప్రదేశ్ చాపర్ట్ సంయుక్త ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో క్విజ్ పోటీలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ బి. తిరుమలరావు తెలిపారు. క్విజ్ పోటీల్లో భాగంగా ఏప్రిల్ 3న ప్రిలిమనరి, 7న ఫైనల్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు మెడికల్ కళాశాలల్లో కమ్యూనిటీ మెడిసిన్ చదివే పోస్టు గ్రాడ్యుయేషన్ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన వచ్చునని ఆయన తెలిపారు. ప్రతి కళాశాల నుంచి 8 మందితో కూడిన టీం పోటీల్లో పాల్గొన వచ్చునని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.9 వేలు, ద్వితీయ బహుమతిగా రూ.6 వేలు, తృతీయ బహుమతిగా రూ.3 వేల నగదు బహుమతి ఐపిహెచ్ఎ రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ అప్పలనాయుడు, ఐఎపిఎస్ఎం రాష్ట్ర ప్రెసిడెంట్ డాక్టర్ సూర్యప్రభ చేతుల మీదుగా అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా క్విజ్ పోటీలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యకళాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏడు కొండలరావు, ప్రొఫెసర్ డాక్టర్ బి. శ్రీదేవి, రాష్ట్ర నోడల్ అధికారి,అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ తిరుమలరావు, డాక్టర్ భాస్కరి, డాక్టర్ రాధిక, డాక్టర్ దివ్య, డాక్టర్ స్పందన, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ జానెట్ తదితరులు పాల్గొన్నారు.

పథకాలపై ప్రచారం



స్థానికులతో మాట్లాడుతున్న విజయ్ కుమార్

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని ఇనమనమెళ్ళూరు గ్రామంలో బాబుష్యూరిటీ-భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి సంతనూతలపాడు నియోజక వర్గ ఇన్‌ఛార్జి బి.ఎన్. విజయ్‌కుమార్ ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మండవ జయంత్ బాబు, ఆడాక స్వాములు, గ్రామ అధ్యక్షుడు నైనాల భావన్నారాయణ, యూనిట్ ఇన్‌ఛార్జి దొప్పా శేషయ్య, మాజీ ఎంపిటిసి మందపల్లి శ్రీను, బూత్ ఇన్‌ఛార్జి దొప్పా సుబ్బారావు, భీమవరపు శ్రీనివాసరావు, ఉప్పుగుండూరి వీరాంజనేయులు, గంగవరపు ప్రసన్న కుమార్, గంగోలు శ్రీను, గంగవరపు జోసఫ్ ,జనసేన మండల అధ్యక్షుడు బాల సుబ్రహ్మణ్యం, జనసేన గ్రామ అధ్యక్షుడు గుద్దేటి సురేష్ బాబు పాల్గొన్నారు.

కొండపి : మండల కేంద్రమైన కొండపిలో బాబు ష్యూరిటీ, భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు నన్నూరి సుబ్బరామయ్య, ఆర్ఎంపి రాము, ఆద్దెపల్లి శ్రీను, కాశయ్య, యూత్ అధ్యక్షుడు కాలేషా పాల్గొన్నారు.

డ్రైనేజీ పరిశీలన



డ్రైనేజీని పరిశీలిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-మద్దిపాడు

డ్రైనేజ్ కాలువను పంట కాలువ ఏర్పాటు చేయడం ఏమిటని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉబ్బా వెంకటేశ్వర్లు ప్రశ్నించారు. మద్దిపాడు బీసీ కాలనీలో డ్రైనేజ్ కోసం తవ్విన గుంత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజ్ నిర్మించేందుకు గుంత తీసినట్లు తెలిపారు. గుంత పది అడుగుల లోతున తీసినట్లు తెలిపారు. దీంతో అది పంట కాలువను తలపిస్తుందన్నారు. గుంతలు తీసి నెల రోజులు దాటినా ఇప్పటి వరకూ పనులు చేపట్టలేదని తెలిపారు. గుంతల నిండా మురుగు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లుతున్నట్లు తెలిపారు. దీంతో రాత్రి సమయంలో కాలనీ వాసులు దోమలతో యుద్ధం చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువ నిర్మాణం పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

టిడిపితోనే అభివృద్ధి

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, క్లస్టర్ ఇన్‌ఛార్జి గాయం తిరుపతిరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపిలో కార్యాలయంలో బీసీ సెల్ మండల అధ్యక్షుడు కూరాకు బాల నారాయణ అధ్యక్షతన బీసీ నాయకులు, కార్యకర్తలతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ నాయకులు ఇంటింటికీ తిరిగి టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి నరసయ్య, తిరుపతిరెడ్డి, దోసపాటి బ్రహ్మంగౌడ్, మండల ఉపాధ్యక్షుడు చావలివెంకటేశ్వర్లు, గాయం రామిరెడ్డి, చీకటి వెంకటసుబ్బయ్య, కోటపాటి శేషయ్య, సుమిత్ర తిరుపతిరెడ్డి, పగడాల శ్రీరాములు రెడ్డి, అచ్చయ్య ఆచారి, పోతురాజు వీరబ్రహ్మం, ఆలా బసవయ్య, కాటేపల్లి చిన్నాపులయ్య, గుమ్మ కొండయ్య, దోసపాటి వెంకట నరసయ్య, జమ్ముల ప్రసాదు, బొల్లం ఏడుకొండలు, షేక్ కాసిం వలి పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

కనిగిరి : సినీ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను చిరంజీవి అభిమానుల ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వద్ధాశ్రమంలోనే వద్దులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు బాషా, అంజి నాయుడు, ఖాజా, ప్రవీణ్, ఖాదర్, శశి పాల్గొన్నారు.

చీరాల : సినీ హీరో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. దేశాయ్ పేట వద్దుల శరణాలయంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు మామిడాల శ్రీనివాసరావు, జనసేనా పార్టీ ఉమ్మడి ప్రకాశం జిల్లా కార్యదర్శి గూడూరు శివరాం ప్రసాద్, వీర మహిళ కారంపూడి పద్మిని, కపాల నాగరాజు, ఉప్పల సురేష్, కష్ణమూర్తి, సురేష్ పాల్గొన్నారు.

ఓటు వినియోగంపై అవగాహన

పెద్దదోర్నాల :మండల పరిధిలోని చింతల, మర్రిపాలెం చెంచుగూడెంల్లోని ఓటు వినియోగంపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిటీడబ్ల్యుఒ జగన్నాథరావు మాట్లాడుతూ నూరు శాతం ఓటింగ్ నమోదు అయ్యేలా చూడాలన్నారు. అనంతరం ఓటర్ల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ అసిస్టెంట్ డైరెక్టర్ ధనుంజయ్, జిల్లా లేబర్ ఆఫీసర్ భూపాల్, నోడల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎటిడబ్ల్యుఒ వెంకటేశ్వర్లు, ఎంఇఒ-2 కొండలరావు, కోఆర్డినేటర్ భూమిని మంతయ్య, సాంకేతిక సహాయకులు షేక్ లాలా అహ్మద్, పంచాయతీ కార్యదర్శి అర్జున్ సింగ్, ప్రధానోపాధ్యాయులు కనకయ్య, సుధాకర్ పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యంగా జీవించవచ్చునని సార్డ్ జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ టి లక్ష్మి తెలిపారు. స్థానిక కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో సార్డ్ బాల ప్రకాశం ఆధ్వర్యంలో చేతుల శుభ్రతపై విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు ఇంటి దగ్గర, పాఠశాలల్లో ఆడుకొనే సమయంలో గోళ్లలోకి మట్టి చేరుతుందన్నారు. సరిగా చేతులు శుభ్రం చేసుకోకపోతే ఆహారం తీసుకునే సమయంలో మట్టి కడుపులోకి చేరి వివిధ రకాల జబ్బులకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా రోగాలకు దూరంగా ఉండవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ ఎస్ తిరుమలారెడ్డి, సార్డ్ బాల ప్రకాశం ఏపిఎం మందా మరియబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అశోక్‌రెడ్డిని కలిసిన ఎంఆర్‌పిఎస్ నాయకులు

ప్రజాశక్తి - గిద్దలూరు

మాదిగ జాతి ప్రయోజనాలను కాపాడే వారికే అండగా ఉండాల్సిన బాధ్యత మాదిగలపై ఉందని ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ మున్నంగి నాగరాజు మాదిగ తెలిపారు. పట్టణంలోని మాదిగలతో బుధవారం ఆయన మాట్లాడారు. ఎంఆర్‌పిఎస్ నాయకుడు మంద కష్ణ మాదిగ మరియు ప్రతినిధుల బందం చంద్రబాబు నాయుడును కలిసి ఆయన ముందు కొన్ని డిమాండ్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. వర్గీకరణ అంశంపై సహకరించాలన్నదే ప్రధానమైన డిమాండ్ అని ఈ విషయంపై చంద్రబాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే ఎంఆర్‌పిఎస్ ఉద్యమకారులకు ప్రభుత్వంలో భాగస్వామ్యం కల్పిస్తామని స్పష్టం చేసినట్లు తెలిపారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ ప్రతినిధుల బందం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ముత్తుముల అశోక్ రెడ్డిని కలిసి తమ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ జాతీయ అధికార ప్రతినిధి జలదంకి నరశింగరావు మాదిగ, ఎంఎస్‌పి రాష్ట్ర కార్యదర్శి పుల్లుగుజ్జు ఫ్రాంక్లిన్ మాదిగ, జిల్లా అధ్యక్షులు తొరటి. ఆనంద్ మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిమూలపు ప్రకాష్ మాదిగ పాల్గొన్నారు.

భైరవ కోనను సందర్శించిన కరికాల వలవన్

ప్రజాశక్తి-సిఎస్.పురం

దేవాదాయ ధర్మాదాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కరికాల వలవన్ శ్రీభైరవేశ్వరస్వామిని, త్రిముఖ దుర్గాదేవి అమ్మవారిని, నగరేశ్వర స్వామిని బుధవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణఅధికారి న్రా నారాయణరెడ్డి ఆధ్వర్యంలో అర్చక బందం కరికాల వలవన్‌కు స్వాగతం పలికారు. అభిషేకం పూజలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. దేవస్థానం శేష వస్త్రాలతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సిద్ధు రమణారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి న్రా నారాయణరెడ్డి, అర్చక బందం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న రోటరీ ప్రతినిధులు

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి - అద్దంకి

రక్తదానం వలన ప్రాణాలను కాపాడగలుగుతామని, ఆరోగ్యవంతమైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని రోటరీ అధ్యక్షులు చిన్ని మురళీకృష్ణ అన్నారు. వెంపరాల గ్రామానికి చెందిన పున్నం శరణ్య ఇంటర్మీడియట్ విద్యార్థిని రక్తహీనతతో బాధపడుతున్నందువల్ల వైద్యులు రక్తం అవసరమని చెప్పడంతో అద్దంకిలోని కట్టకిందపాలెంకు చెందిన కొడవటి రవితేజ రక్తదానం చేసి ఆదుకున్నారు. రక్తదాతను రోటరీ క్లబ్ ప్రత్యేకంగా అభినందించారు. రోటరీ బ్లడ్ డొనేషన్ ఛైర్మన్ చుండూరు మురళి సుధాకరరావు ప్రోత్సాహంతో జరిగిన 422వ రక్తదానమని అన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు, ఇన్ ఛార్జి కార్యదర్శి అళహరి హరిబాబు, పూర్వ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు, షేక్ మొహమ్మద్ రఫీ పాల్గొన్నారు.


కొండయ్యను సత్కరిస్తున్న సంతమాగులూరు నేతలు

కొండయ్యకు అభినందన

ప్రజాశక్తి - సంతమాగులూరు

టిడిపి చీరాల నియోజకవర్గ అభ్యర్థిగా అధిష్టానం మాలకొండయ్యను ప్రకటించడంతో సంతమాగులూరు మండలంలోని తంగేడుమల్లి, గురిజేపల్లి, పుట్టావారిపాలెం గ్రామాలకు చెందిన బిసి, ఎస్సి సామాజిక వర్గం నాయకులు టిడిపి రాష్ట్ర కార్యదర్శి ధూపాటి ఏసోబు, మాదాల సుబ్బారావు, సిరుగూరి గాబ్రియేలు, లక్ష్మయ్య, అశోక్ తదితరులు చీరాల టిడిపి కార్యాలయంలో కలిసి తమ సంఘీభావాన్ని ప్రకటించి అభినందనలు తెలిపారు.


కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

పట్టణంలో పోలీస్ కవాతు

ప్రజాశక్తి - బాపట్ల

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో పట్టణంలోని జిబిసి రోడ్డులో పోలీసులు, సాయుధ బలగాలతో బుధవారం కవతు నిర్వహించారు. పట్టణ సిఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఎస్ఐ అబ్దుల్ రజాక్, ట్రాఫిక్ ఎస్ఐ సుధాకర్ ప్రధాన కూడళ్లలో కవాతు కొనసాగించారు.

వెంకటేశ్వరస్వామి విగ్రహ ప్రతిష్టాపన

ప్రజాశక్తి - సంతనూతలపాడు

నూతనంగా నిర్మించిన శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వార్ల విగ్రహ ప్రతిష్ట వేడుకలు కన్నుల పండుగగా బుధవారం జరిగాయి. ఈనెల 24నుండి 27వరకు వైభవంగా నిర్వహించారు. టిటిడి వేదపండితులు ఎన్ జగదీశ్వర ఆచార్యులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అన్నదానం చేశారు. వేడుకల్లో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, సంతనూతలపాడు వైసిపి అభ్యర్థి డాక్టర్ మేరుగు నాగార్జున, వైసిపి అధ్యక్షులు దుంపా చెంచిరెడ్డి, జెసిఎస్ కన్వీనర్ దుంపా యలమందారెడ్డి, మాజీ ఎంఎల్ఎ, టిడిపి అభ్యర్థి బిఎన్ విజయకుమార్, టిడిపి అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ జడ్పిటిసి తన్నీరు శ్రీనివాసరావు, ఆలయ కమిటీ అధ్యక్షులు ఎ చెంచురత్నం, కార్యదర్శి ఎస్వి సుబ్బారావు, కోశాధికారి ఎస్ త్రినాధరావు, ఉపాధ్యక్షులు జి శరత్‌బాబు, ఎ ధనశేఖర్ పాల్గొన్నారు.

అర్చకులపై దాడి అమానుషం

ప్రజాశక్తి - రేపల్లె

శివాలయ అర్చకులపై దాడి అమానుషమని బ్రాహ్మణ సంక్షేమ సమైక్య సభ్యులు సివి మోహనరావు పేర్కొన్నారు. కాకినాడ శివాలయంలో సోమవారం రాత్రి విధులు నిర్వహిస్తున్న అర్చకులపై కాకినాడ మాజీ కార్పొరేటర్ పరుష పదజాలంతో దూషిస్తూ అర్చకులపై చేసిన దాడికి నిరసన తెలిపారు. నిందితునిపై చట్టపర మైన చర్యలు తీసుకోవాలని కోరుతూ తహశీల్దారుకు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ కాకినాడకు చెందిన మాజీ కార్పొరేటర్ శివాలయం లోనికి వచ్చి తను ఇచ్చిన పాలు శివలింగంపై సరిగా పోయలేదని గర్భగుడి వద్ద విధులు నిర్వహిస్తున్న అర్చకులు వెంకట సత్యసాయిపై దాడి చేయడం దుర్మార్గమని అన్నారు. ఆలయంలోనే ప్రక్కన ఉపాలయంలో పనిచేస్తున్న సహాయ అర్చకులు మద్దిరాల విజయ్ కుమార్ అడ్డురాగా అతనినీ అసభ్య పదజాలంతో దూషించి చేయిజేసుకోవటం దుర్మార్గమని అన్నారు. అర్చకులను


తహశీల్దారుకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

బెదిరించి, కొట్టిన మాజీ కార్పొరేటర్ చంద్రావు మీద వెంటనే చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. అర్చకులకు సరైన రక్షణ కల్పించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. నిందితునిపై చర్యలు తీసుకునే వరకు ఆలయాలలో పౌరోహిత్యం ఆపివేస్తామని, ఆలయాలను మూసివేస్తామని హెచ్చరించారు. కొట్టూరు పూర్ణచంద్రరావు, అగస్త్య, చావలి సురేష్ శర్మ, నాగశ్రీ పాల్గొన్నారు.

పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - పర్చూరు

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని రిటర్నింగ్ అధికారి, బాపట్ల ఆర్‌డిఒ జి రవీందర్ సూచించారు. నియోజకవర్గంలో పోలింగ్ నిర్వహణలో ఉండే పిఒ, ఎపిఒలకు శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్స్ కు ఈవిఎం, వివిపిటి సియు, బియుల పని విధానం, పోలింగ్ సందర్భంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై శిక్షణ స్థానిక వైఆర్ హైస్కూలు ఎదురు గల క్రీడా వికాస కేంద్రం నందు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గం మాస్టర్ ట్రైనర్, చిన్నగంజాం తహశీల్దార్ జివిఎన్ ఫణీంద్రబాబు వివరించారు. ఏ ఫామ్ ఎలా పూర్తి చేయాలి, మాక్ పోలింగ్ నిర్వహించడం, ఈవిఎం పని విధానంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా చూడాలి, ముందు రోజే పోలింగ్ నిర్వహణ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి వెళ్లారని చెప్పారు.


శిక్షణలో మాట్లాడుతున్న బాపట్ల ఆర్‌డిఒ రవీందర్

నియోజకవర్గంలో నియమించబడే పిఒ, ఎపిఒలు శిక్షణకు అనుగుణంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పర్చూరు ఎఆర్ఒ సిహెచ్ సుబ్బయ్య, యద్దనపూడి ఎఆర్ఒ వై నాగరాజు, నియోజకవర్గ ఎన్నికల డిప్యూటీ తహశీల్దారు పి సూర్యనారాయణ పాల్గొన్నారు.

ప్రతిభా వేతనం జాబితా విడుదల

ప్రజాశక్తి - పంగులూరు

విద్యున్నతి ఫౌండేషన్ ద్వారా ప్రతిభా ఉపకార వేతనాల జాబితాను ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ బుధవారం విడుదల చేశారు. జాగర్లమూడివారిపాలెం, ముప్పవరం గ్రామాల మాజీ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, గంగవరం గ్రామానికి చెందిన విశ్రాంత హెచ్ఎం బోడెంపూడి రామమూర్తి జ్ఞాపకార్థం ఫౌండేషన్ను ఏర్పాటు చేసి 15మంది విద్యార్థులను ప్రతిభ పరీక్ష ద్వారా ఎంపిక చేసి ఇంటర్మీడియట్ రెండు సంవత్సరాలకు సంబంధించి ఏడాదికి రూ.10వేల చొప్పున ఒక్కో విద్యార్థికి రూ.20వేలు అందిస్తున్నారు. గత ఫిబ్రవరి 11న అద్దంకి, పంగులూరు, ఇంకొల్లు మండలాల్లోని 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించారు. వీరికి 2024 – 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ చదువుకోవటానికి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు తెలిపారు. అద్దంకి, బూదవాడ, చందలూరు, పావులూరు, దుద్దుకూరు పాఠశాల నుండి ఇద్దరు చొప్పున, తిమ్మాయపాలెం, చక్రాయపాలెం, దేనువకొండ, పంగులూరు, గంగవరం ఎస్‌వికె ఉన్నత పాఠశాలల నుండి 15మంది విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు. అద్దంకి మండలం నుండి ఎస్ సాయి చరిష్మా, ఇంకొల్లు మండలం నుండి భూమిశెట్టి గౌతమి, పంగులూరు మండలం బూదవాడ నుండి షేక్ గౌస్ బాషాలు మొదటి స్థానంలో నిలిచినట్లు చెప్పారు. విజేతలకు ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలిపారు.


విద్యున్నతి ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ

అద్దంకి : గత ఫిబ్రవరి 11న విద్యోన్నతి ఫౌండేషన్ ఉపకార వేతనాలకోసం నిర్వహించిన ప్రతిభా పరీక్షల్లో ఎంపికైన విద్యార్థుల జాబితాను బుధవారం విడుదల చేశారు. వీరికి జులైలో అడ్మిషన్ పొందిన జూనియర్ కాలేజస్ అథారిటీ పేపర్ తీసుకొని విద్యోన్న ఫౌండేషన్ ఏర్పాటు చేసే కార్యక్రమంలో ఆ పేపర్స్ ఇచ్చినట్లయితే నేరుగా విద్యార్థుల కాతాల్లో రూ.10వేల చొప్పున జమ చేస్తామని ఫౌండేషన్ డైరెక్టర్ దూళిపాళ్ల వీరనారాయణ తెలిపారు. బుద్దిస్ట్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు బాబురావు మాట్లాడుతూ బ్యాంకు నందు సిన్సియర్ ఆఫీసర్‌గా పనిచేసిన దూళిపాళ్ల వీరనారాయణ శేష జీవితంలో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలకు ముందుకు రావడం ఎంతో అభినందనీయమని అన్నారు. కార్యక్రమంలో పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు మన్నం త్రిమూర్తులు, పొడపాటి కృష్ణారావు, కోట వెంకట శ్రీనివాసరావు, తేల హనుమంతరావు పాల్గొన్నారు.

గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి - మార్కాపురం రూరల్

మండలంలోని రాయవరం రైల్వే స్టేషన్ నుండి కంభం వెళ్లే మార్గమధ్యంలోని బోడిచెర్ల రైల్వే గేట్ సమీపంలో కెఎం నెంబర్ 158/37–39 రైల్వే ట్రాక్‌పై వ్యక్తి మృతదేహం పడి ఉన్నట్లు ట్రాక్ మెన్ మార్కాపురం రైల్వే స్టేషన్ మాస్టర్‌కు సమాచారం అందించాడు. స్టేషన్ మాస్టర్ ఘటన గురించి జిఆర్‌పి పోలీసులకు తెలుపటంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. రైలు పట్టాలు దాటుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు గూడ్స్ రైలు ఢీకొని వ్యక్తి మరణించి ఉంటాడని ప్రాథమిక అంచనాకొచ్చారు. మంగళవారం సాయంత్రం సుమారు 7:30 సమయంలో జరిగినట్లు సమాచారం. మృతుని వయస్సు 40 నుంచి 45ఏళ్లు ఉండవచ్చని, శరీరంపై తెల్లని చొక్కా మాత్రమే ఉందని, నల్లని జుట్టు, నల్లని గడ్డంతో ఉన్నారని, మృతుడి వివరాలు తెలిస్తే రైల్వే పోలీసులకు తెలుపాలని కోరారు.


సదస్సులో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

బీసీ నాయకుల ఆత్మీయ సదస్సు

ప్రజాశక్తి - సంతనూతలపాడు

మండలంలోని పేర్నమిట్టలోని లింగారెడ్డి ఫంక్షన్ హాల్ నందు వైసిపి బిసి నాయకుల ఆత్మీయ సదస్సు బుధవారం నిర్వహించారు. సదస్సులో మంత్రి డాక్టర్ మేరుగు నాగార్జున హాజరై మాట్లాడారు. రానున్న ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా వైసిపికి ఓట్లు వేసి, వేయించి సిఎంగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. బిసి నాయకులు మాట్లాడుతూ ఎంఎల్ఎ మేరుగ నాగార్జునను గెలిపించుకోవడానికి కృషి చేస్తామని అన్నారు. సదస్సుకు శాలివాహన కార్పొరేషన్ డైరెక్టరు పేరాల చెన్నకేశవులు అధ్యక్షత వహించారు. సదస్సులో చీమకుర్తి మునిసిపల్ ఛైర్మన్ జి రాజ్యలక్ష్మి, బీసీ నాయకులు ఎం నాగేశ్వరరావు, మోహన్, గిరి, ఏడుకొండలు, సంజీవరావు, సుబ్రహ్మణ్యం, శ్రీను, సుబ్బారావు, శేషాద్రి, యల్లయ్య, చంద్ర పాల్గొన్నారు.


ఇంకొల్లులో వాహనాలు తనిఖీ చేస్తున్న దృశ్యం

వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్న నేపథ్యంలో స్థానిక సినిమా హాల్ సెంటర్లో వాహనాలను అధికారులు తనిఖీలు చేస్తున్నారు. కార్లు, జీపులతో పాటు పలు రకాల వాహనాలు ఆపి తనిఖీలు చేస్తున్నారు. అక్రమంగా నగదు, మద్యం, ఇతర ఏమైనా ప్రలోభపెట్టే వస్తువులు తరలిస్తున్నారా అనే కోణంలో వాహనాలను తనిఖీ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో ఎఫ్ఎస్‌టి టీం అధికారి లక్ష్మీనారాయణ, పోలీసు సిబ్బంది ఉన్నారు.


స్కానింగ్ సెంటర్ల సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డాక్టర్లు

స్కానింగ్ సెంటర్లలో పరిశీలన

ప్రజాశక్తి - రేపల్లె

పట్టణంలోని ప్రైవేటు స్కానింగ్ సెంటర్లను డాక్టర్ ఎస్ రమేష్, డాక్టర్ ఆర్ జాన్ ప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ సిబ్బంది బుధవారం తనిఖీ నిర్వహించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్లు, అనుమతులు లేకుండా నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు. గర్భిణులు ప్రభుత్వ సెంటర్లలోనే స్కానింగ్ చేయించుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో డయాగ్నోస్టిక్ సెంటర్, రేడియాలజీ, మెమోగ్రామ్ ఉచిత సేవలపై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, కోర్టుల ఆవరణలో హెల్త్ క్యాంపులు నిర్వహిస్తే బాగుంటుందని పేర్కొన్నారు.ం

ముగిసిన పరీక్షలు

ప్రజాశక్తి - పర్చూరు

పదవ తరగతి పరీక్షల్లో బుధవారం జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షకు 17 మంది గైర్హాజరైనట్లు ఎంఈఓ ఎం సత్యనారాయణ, పి వెంకట్రామయ్య తెలిపారు. మండలంలో 732 మందికి గాను 715మంది హాజరైనట్లు వివరించారు. నేడు జరిగిన సోషల్ స్టడీస్ పరీక్షతో పరీక్షలు ముగిశాయని తెలిపారు.

ప్రజాశక్తి
7
గురువారం 28 మార్చి 2024

మోసం చేయడానికి 'సిద్ధమా?'

ఎమ్మెల్యే ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ రవికుమార్

ప్రజాశక్తి - పంగులూరు

ముప్పవరంలోని టిడిపి కార్యాలయం నందు చక్రాయపాలెం, గోపాలపురం, సింగరకొండపాలెం, కొత్త రెడ్డిపాలెం, చిన్నకొత్తపల్లి, శ్రీనివాస నగర్, శంఖవరం ప్పాడు, మైలవరం, వెంపరాల గ్రామల్లోని టిడిపి శ్రేణుల తో గ్రామాల వారీగా ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ బుధవారం సమావేశం అయ్యారు. రానున్న ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు, నాడు పాదయా త్రలో ఎన్నికల మేనిఫెస్టోలో జగన్ దాదాపు 730కిపైగా హామీలిచ్చారని గుర్తు చేశారు. ఆ హామీల్లో ఎన్ని నెరవేర్చారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. 730 హామీలిచ్చిన జగన్‌రెడ్డి అందులో 85శాతం అంటే 631 కిపైగా హామీలు అమలు చేయలేదని, 99శాతం హామీలు అమలు చేశామంటూ సిఎం హోదాలో అబద్దాలు చెప్ప డం బాధాకరమని అన్నారు. ఏ ఊరికి ఏ హామీ ఇచ్చారో వాటిని ఎందుకు అమలు చేయలేదో ఆయా ప్రాంతాల ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తామంతా సిద్ధం అంటున్న వారు ఎలా మీరు సిద్ధమో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు.

పంగులూరు : వైసిపి ఎస్సీ సెల్ మండల కన్వీనర్ పూనూరు నరేంద్ర టిడిపిలో బుధవారం చేరారు. ముప్ప వరంలోని టిడిపి కార్యాలయంలో ఎంఎల్ఎ గొట్టిపాటి రవికుమార్ సమక్షంలో టిడిపి కండువా కప్పుకున్నారు. కార్యక్రమంలో అద్దంకి టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు వలపర్ల సుబ్బారావు, తెలగతోటి రాధాకృష్ణ మూర్తి, రేణంగివరం మాజీ సర్పంచ్ అమర్లపూడి ఏసోబు, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు మంద ఆమోస్, అద్దంకి మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, కొరిశపాడు ఎస్సీ సెల్ అధ్యక్షుడు మందా నాగేశ్వరరావు, అరికట్లవారిపాలెం మాజీ సర్పంచ్ ఉన్నం రవికుమార్, కత్తి అశోక్ పాల్గొన్నారు.

చిచ్చు రేపుతున్న నాయకులు

రెండు పార్టీల కండువాలు వేసుకుంటున్న జనం

ప్రజాశక్తి - శింగరాయకొండ

ఎన్నికలు వచ్చాయంటే గ్రామాల్లోచిచ్చు రేగాల్సిందే. గ్రామాల్లో ఉన్న నాయకులు తమ మెప్పు కోసం అక్కడ ఉన్నవారిని తమ వర్గం అంటే తమ వర్గం అంటూ తీసు కుని వెళ్లి మెడలోవైసిపీ, టిడీపీ కండువాలు వేయించ డం అలవాటైపోయింది. ప్రస్తుతం అదే ట్రెండు ఇక్కడ కొనసాగుతుంది. ఒక పార్టీ నాయకులైతే అందరి మెడ లో కండవలు వేపించే పనిలో పడిపోయారు. వైసిపికి మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ కొండెపి వైసిపి అభ్యర్థిగా రంగంలోకి దిగారు. డిసెంబర్ చివరి వారంలో బాధ్యతలు స్వీకరించిన ఆయన గ్రామాల్లో తిరుగుతున్నారు. అయితే ఆయన మెప్పుకోసం కొంత మంది వైసిపి నాయకులు వైసిపి మండల అధ్యక్షునికి తెలిసినప్పటికీ వైసిపి నాయకులు వైసిపిలోనే కండవ లూ వేపించడం జరిగింది. అయితే మరి కొంతమందైతే టిడిపి నాయకుల్ని వైసిపిలోకి ఆహ్వానించి వారి మెడలో వైసీపీ కండువలు వేయించారు. అయితే వాళ్లంతా సాయంత్రానికి మళ్లీ వెళ్లి మమ్మల్ని బలవంతంగా తీసుకుపోయారని వైసీపీ నాయకులు మాయమాటలు చెప్పారని చెప్పి మళ్లీ టిడిపి కండువలు వేసుకొని తిరుగుతున్నారు. అయితే ఇదంతా ఎక్కువగా శింగరా యకొండ మండలంలోనే జరగటం విశేషం. పాకల, ఊళ్లపాలెం, బింగినపల్లి, సోమరాజుపల్లి, పాత శింగరా యకొండ, కనుమల్ల, కలికివాయి, శానంపూడి గ్రామా ల్లో ఉన్న కొంతమంది జనం అటు వైసీపీ, టిడిపి నాయ కుల మెప్పుల కోసం బలైపోతున్నారు. రాత్రిపూట వైసిపి కండువలు వేసుకొని మళ్లీ మరుసటి రోజు సాయం త్రానికి టిడిపి కండువలు వేసుకోవటం ఇక్కడ జరుగు తూనే ఉంది. అయితే ఈ పార్టీల మార్పులు చేర్పులు వెనక కొంత ఆర్థిక భారం కూడా పడుతుందని నాయ కులు చెప్పుకుంటున్నారు. మండల స్థాయిలోని నాయ కులు మెప్పుల కోసం ఎలాగైనా నియోజకవర్గ బాస్ దగ్గర అధిక మార్కులు ఉండాలన్న ఉద్దేశంతో గ్రామా ల్లో ఉన్న నాయకులు మండల స్థాయి నాయకులకు సైతం సమాచారం ఇవ్వకుండా పార్టీలోకి తీసుకుపోయి వైసిపి, టిడిపి కండువలు వేపించుకోవడం జరుగు తుంది. మరుసటి రోజు సోషల్ మీడియా పత్రికల ద్వారా తెలుసుకొని వీళ్లు మన పార్టీయే కదా అని వారికి వారే చర్చి పెట్టుకోవడం సాగుతుంది. టిడిపిలో ఉన్న నాయకులు టిడిపి నాయకులకు కండలు ఇప్పించడం కూడా జరుగుతుంది. అదేవిధంగా వైసీపీలో ఉన్న నాయకులు వైసిపిలో ఉన్న వారికి వైసిపి కండువలు వేపించడం సాగుతుంది. అధిక సంఖ్యలో ఇటీవల కాలంలో మంత్రి ఆదిమూలపు సురేష్‌కు ఇలాంటి సంఘటనలు ఎదురయ్యాయి. అలాంటి వాటిలో నిజాలు తెలుసుకొని ఆయన కూడా అవాక్ అయినట్లు తెలుస్తుంది. కొందరు వైసిపి నాయకులు మంత్రి దగ్గర మెప్పు పొందేందుకు ఇలాంటి ప్రయత్నాలు తీవ్రంగా చేసే పనిలో నిమగ్నమై ఉన్నారు. టిడిపి, వైసీపీ నాయ కుల మెప్పుల కోసం గ్రామాల్లో ఉన్న బంధుత్వాలు సైతం చిచ్చు రేగుతోందని చర్చ సాగుతుంది.

పోలీసుల అదుపులో బైకు దొంగలు



బైకులను చూపుతున్న డిఎస్పి మురళీకృష్ణ

ప్రజాశక్తి - భట్టిప్రోలు

స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో కొన్ని రోజుల క్రితం దొంగిలించబడిన మోటార్ సైకిళ్లను పోలీసులు ఎట్టకేలకు పట్టుకున్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు రేపల్లె డిఎస్పి మురళీకృష్ణ, వేమూరు సిఐ పి రామకృష్ణ, భట్టిప్రోలు ఎస్ఐ కె శ్రీనివాసరావు తమ సిబ్బందితో భట్టిప్రోలు పరిసర ప్రాంతంలో దొంగిలించబడిన 8బైక లను, బైకుల చోరీకి వినియోగించిన ఇన్నోవా కారును అదుపులోకి తీసుకున్నారు. స్థానిక పోలీసు స్టేషన్లో బుధ వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్పి మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. ఐలవరంలో మణికంఠ సప్లయర్స్ వద్ద ఈనెల 20న రోడ్డు పక్కన పెట్టి ఉన్న మోటార్ బైకును దొంగిలించగా బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలానికి చెందిన మీరా జ్యోతి ప్రసన్న కుమార్ నాయక్ అనే 23ఏళ్ల యువకుడిని అదుపులోకి తీసుకుని విచారించినట్లు తెలిపారు. బట్టిప్రోలు మండలం లో నాలుగు మోటార్ సైకిళ్లు, కర్లపాలెం స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్, టంగుటూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మోటార్ సైకిల్ దొంగిలించినట్లు ఒప్పుకున్నాడని చెప్పారు. వీటిని దొంగలించటానికి ఇన్నోవా కారును ఉపయోగించుకున్నట్లు తెలిపారు. ఆ కారులో వెళుతూ రోడ్డు ప్రక్కన ఆగి ఉన్న బైకులను మారు తాళంతో తీయడం లేదా దానికి సంబంధించిన వైర్లను తొలగించి బైకులను దొంగిలిస్తూ ఉండేవారని పేర్కొన్నారు. ఇతనితోపాటు రమావత్ దుర్గాప్రసాద్ నాయక్, బాణావత్ తులసి బాబు నాయక్, బాణావత్ హనుమాన్ నాయక్ ఉన్నట్లుగా తెలిపారు. వారిపై కేసు నమోదు చేసి విచారించి వారి నుండి రూ.3.80లక్షల విలువైన బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. భట్టిప్రోలు స్టేషన్ పరిధిలో జనవరి 27న మరో ముద్దాయిలు గ్రామ శివారులో పసుపులేటి రాజేష్ పొలం ఎదురుగా ఎన్‌హెచ్ 216 రోడ్డులో రాత్రి సమయంలో రోడ్డు పక్కన పెట్టి పొలంలోకి వెళ్లిన మోటార్ సైకిల్‌ను దొంగిలించిన కేసులో ముద్దాయిలను కూడా అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసు విచారించగా కర్లపాలెం మండలం పెద్ద పులుగు వారిపాలెంకు చెందిన శవనం శ్రీనివాసరెడ్డి, మురళీకృష్ణారెడ్డి, భట్టిప్రోలు మండలం ఓలేరు గ్రామానికి చెందిన దాసరి భరత్ అదుపులోకి తీసుకొని విచారించగా రూ.1.40లక్షల విలువైన రెండు మోటార్ బైకులను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పల్నాడు జిల్లా బొల్లాపల్లిలో సుగాలి యువకులు ఈ ప్రాంతంలో పంట పొలాలకు వినియోగించే పరదాలు, అద్దె ప్రాతిపదికన అందించేందుకు వచ్చిన సమయంలో ఈ ప్రాంతాన్ని గమనించి బైకులను దొంగతనానికి పాల్పడినట్లు తెలిపారు. నిందితులను కోర్టులో హాజరు పర్చినట్లు తెలిపారు. బైకులను కూడా కోర్టుకు అందజేసినట్లు తెలిపారు. చట్టంతో సంఘర్షణ పడిన మరొక బాలుడిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కేసును ఛేదించిన పోలీసు సిబ్బందిని అభినందించారు.

రోడ్డుపై మురుగునీరు


రోడ్డుపై మురుగు నీరు

ప్రజాశక్తి - ఇంకొల్లు రూరల్

స్థానిక శివాలయం బజారులో రోడ్డుపైనే మురుగు నీరు పారుతున్నది. రోడ్డుకు ఇరువైపుల రోడ్డు ఆక్రమించి మెట్లు కట్టుకోవటంతో పాటు కాలువల్లో పూడిక తీసే అవకాశం లేకుండా రాళ్ళు అడ్డుపడినప్పుడు రోడ్డుపైనే మురుగు నీరు వస్తుంది. నిత్యం రద్దీగా ఉండే బజారులో ఇలా మురుగు నీరు పారుతుండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవడమే కుండా అసహనం వ్యక్తం చేస్తున్నారు. కొద్దిపాటి వర్షం కురిసినా ఇలానే రోడ్డు మీదకు మురుగు నీరు వస్తుంది. గతంలో ఇలా ఉన్నా పాలకులు ఎవ్వరూ పట్టించుకోవటం లేదు. పంచాయతి ఇఒ కోటి నాగులు పరిస్థితిని పరిశీలించారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. మురుగు నీటిలోనే రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలు పూర్తిస్థాయిలో పూడిక తీయించి మురుగు పారేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధిని చూసి ఓటేయండి:అన్నా


అన్నా రాంబాబును సన్మానిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కొనకనమిట్ల

ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు చేసిన అభివృద్ధిని, అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి వైసిపిని గెలిపించాలని మార్కాపురం వైసిపీ అభ్యర్థి అన్నా రాంబాబు కోరారు. గార్లదిన్నె, నాగిరెడ్డిపల్లె, కష్టారెడ్డి పల్లి, రేగుమానుపల్లి, గుర్రాలమడు గు, వద్దిమడుగు, చౌటపల్లి, ఎదురాళ్లపాడు గ్రామాల్లో ఆయన బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత వెలుగొండ క్షేత్రంలో శ్రీవెంకటేశ్వర స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయా గ్రామాల్లో నాయ కులు, కార్యకర్తలు పూలమాలలు వేసి, శాలువాలు కప్పి సన్మానించారు. మహిళలు హారతులిచ్చి స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపిపి మోరబోయిన మురళీ కృష్ణ, జడ్‌పిటిసి అక్కిదాసరి ఏడుకొండలు, వైసీపీ మండల కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, నాయకులు ఉడుముల గురువారెడ్డి, సచివాలయ కన్వీనర్ సూరవరపు పెద్ద వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఉన్నం శ్రీను, వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి మంచికల చిన్నకోటేశ్వరరావు, సేవాదళ్ జిల్లా కార్యదర్శి మందలపు శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచులు బోయిన వెంకటేశ్వర్లు, పిన్నిక పిచ్చయ్య, గొలమారి భవాని, సింగిల్ విండో అధ్యక్షులు ఉడుముల కాశిరెడ్డి, వెలుగొండ ఆలయ చైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, బైరెడ్డి కొండారెడ్డి, తాతిరెడ్డి చలమారెడ్డి, సింగా రెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, శిరుగురి కోటేశ్వరావు, ఇజ్రాయిల్, యద్దనపూడి గురవయ్య, ఎంపిటిసిలు చిన్నమ్మి, సిహెచ్ వెలుగొండయ్య, ఉపసర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, బిపేట జడ్‌పిటిసి వెంకటరాజు, నాయకులు చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


పచ్చకూరా కూలీలతో మంత్రి ఆదిములపు సురేష్

సురేష్ ఆత్మీయ సమ్మేళనాలు

ప్రజాశక్తి - శింగరాయకొండ

జరుగుమల్లి మండలంలో మున్సిపల్ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, కొండెపి వైసిపి అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆత్మీయ సమ్మేళనాలు బుధవారం నిర్వహించారు. చిలుకూరపాడు, పైడిపాడు, రెడ్డిపాలెం, వర్దినేనివారి పాలెంలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో బత్తిన మదనమనోహర్, పిన్నిక శ్రీనివాసరావు, జెసిఎస్ కన్వీనర్ రామచంద్ర, పైడిపాడు సర్పంచ్ నాగినేని భాస్కరరావు, పాటిబండ్ల నాగేశ్వరరావుతోపాటు ఆ గ్రామాల నాయకులు వీరి వెంట ఉన్నారు. గ్రామాల్లోకి వెళ్లిన సమయంలో పొగాకు బ్యారన్ వద్ద పచ్చకు అల్లుతున్న కార్మికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.


వైద్యశాలల్లో రోగులతో మాట్లాడుతున్న ఆర్‌డి శోభారాణి

మెరుగైన వైద్యం అందిస్తాం

ప్రజాశక్తి - కర్లపాలెం

రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోందని వైద్య శాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ శోభారాణి అన్నారు. మండలంలోని చింతాయపాలెం, యాజలి గ్రామాల్లో గత కొద్ది రోజులుగా వాంతులు, విరోచ నాలు, డెంగ్యూ జ్వరాలతో బాధపడుతూ ప్రైవేట్, ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న రోగులను ఆమె బుధ వారం పరామర్శించారు. జాయింట్ డైరెక్టర్ డి మోహన కృష్ణా, డిప్యూటీ ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు, డిపిఎంఒ డాక్టర్ రోహిణీరత్నశ్రీ, ఎపిడమిక్ సూపర్ వైజర్ పి ప్రభాకర్, డాక్టర్ రమణ, పిహెచ్‌సి ఎల్‌టి కరుణాకర్ పాల్గొన్నారు.

ఆ రోడ్డులో ప్రయాణం నరకమే


అధ్వానంగా గనివెనపాడు రోడ్డు

ప్రజాశక్తి - కొనకనమిట్ల

మండలంలోని వాగుమడుగు నుండి గనివెనపాడుకు వెళ్లే రోడ్డు కోతకు గురై రాళ్లు బైటపడి అధ్వానంగా తయార యింది. గనివెనపాడు నుండి నిత్యం మండల కేంద్రానికి, పొదిలి, మార్కాపురం వివిధ పనుల నిమిత్తం రావాల్సి ఉంది. ద్విచక్ర వాహనాల మీద ప్రయాణం చేయాలన్న, కాలినడకన నడిచి వెళ్లాలన్న రాళ్లు గుచ్చుకొని నాన ఇబ్బందులకు గురవుతున్నామని వాపోతున్నారు. దారిన ద్విచక్ర వాహనాలలో ప్రయాణం చేయాలంటే బండికి పంచర్ కావాల్సిందేనని ప్రయాణికులు అంటున్నారు. గనివెనపాడు నుండి వాగుమడుగు దాకా అన్ని గుంతలేనని, రాత్రి సమయాలలో తమ బాధలు వర్ణనా తీతమని గ్రామస్తులు ప్రజాశక్తితో వాపోయారు. పలుమార్లు అధికారులు దష్టికి తీసుకెళ్లిన పట్టించుకున్న పాపాన పోలేదని గ్రామస్తులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ఈ రహదారిని మరమ్మత్తులు చేపట్టి తమ ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు అభ్యర్థిస్తున్నారు.

పూర్తిస్థాయిలో క్లైయిమ్స్ పరిష్కారం

సిఇఒకు వివరించిన కలెక్టర్ దినేష్‌కుమార్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన ఫారం-7, ఫారం-8లను పూర్తి స్థాయిలో పరిష్కరించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏఎస్.దినేష్‌కుమార్ తెలిపారు. ఎన్నికల సంబంధిత అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సిఈఒ) ముఖేష్‌కుమార్ మీనా బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ, డిఆర్ఒ ఆర్. శ్రీలత, అసిస్టెంట్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్లను ప్రలోభపెట్టేలా తరలిస్తున్నట్లుగా అనుమానాస్పదంగా ఉన్న సుమారు రూ.45 లక్షల విలువైన డబ్బు, మద్యం, ఇతర వస్తువులను స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ విషయమై సిఈఒ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదులను పరిష్కరిస్తున్న నివేదికలను ప్రతిరోజూ సకాలంలో తనకు పంపించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ దినేష్‌కుమార్

ఘనంగా రంగస్థల దినోత్సవం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

స్థానిక ఒంగోలులోని సి.వి.యన్. రీడింగ్ రూం ఆవరణలో నాగినేని నర సింహారావు మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవ వేడుకల్ని ఘనం గా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అన్న నల్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నాటక సంస్థలను ప్రోత్సహించడంలో ప్రభుత్వాలు మరియు ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పిం చి వారి ద్వారా నాటకరంగాన్ని అభివృద్ధి చేయ డం మంచిదని సూచించారు. సభకు సంత వేలూరి కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. సంస్థ అధ్యక్షులు మిడసల మల్లిఖార్జునరావు సభా పరిచయం చేయగా, ఆత్మీయ అతిథు లుగా పరాంకుశం కేశవాచార్యులు మాట్లా డారు. కార్యక్రమంలో నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారా యణ, కళామిత్రమండలి జాతీయ.అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సంస్థ కార్యదర్శి కనమాల రాఘవులు, డా కె సీతా రామయ్య, ఆర్ సదానందరావు,జి.మస్తానయ్య, కుర్రా ప్రసాద్‌బాబు, తంగెళ్ల నాగభూషణం, పి.వెంక టేశ్వర్లు, రాయపాటి ఆశీర్వాదం తదితరులు ప్రసంగించారు. ముందుగా చందూ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు చేసిన నృత్యాలు సభికులను విశేషంగా ఆకట్టుకున్నాయి.


నృత్యం చేస్తున్న చిన్నారులు

సబ్సిడీపై దాణా పంపిణీ చేయాలి

ఏపీ గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం డిమాండ్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సబ్సిడీపై జీవాలకు దాణా, గడ్డి సరఫరా చేయాలని, తాగునీటి సమస్యలను పరిష్కరించి వలసలు నివారించాలని ఎపి గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం జిల్లా కార్యదర్శి తోట తిరుపతిరావు డిమాండ్ చేశారు. గత వారం రోజుల నుండి ఎపి గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టంగుటూరు, మద్దిపాడు, ఒం గోలు, కొత్తపట్నం మండలాల్లో టంగుటూరు, జమ్ములపాలెం, ఎం నిడమానూరు, మర్లపాడు, కొణిజేడు, మద్దిపాడు, ఇనమనమెళ్ళూరు, యర్రజర్ల, కరవది, ఉలిచి , పాదర్తి, కొత్తపట్నం తదితర గ్రామాలలో పర్యటించి గొర్రెల కాపరుల సమస్యలు పరిశీలించారు. ఈ సందర్భంగా తోట తిరుపతిరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాలు సరిగ్గా లేనందున సాగర్ వాటర్ లేకపోవడంతో తాగునీరు, తగినంత మేత, అందుబాటులో లేక మూగ జీవాలు అర్ధాకలితో అల్లాడుతున్నాయ న్నారు. స్థానికంగా మేత, నీళ్ల అందుబాటులో లేక ప్రతి సంవత్సరం పెంపకందారులు సుదూర ప్రాంతాలకు కుటుంబాలను వదిలి వలసలు పోయి అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో వర్షాలు లేని సమయంలో సబ్సిడీపై దాణా సరఫరా చేసేవారని, వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆపివేశారన్నారు. గొర్రెలు, మేకల పెంపకందార్లకు ఉపయోగపడే పథకాలను రద్దు చేశారన్నారు. తాము అధికారంలోకి వస్తే తెలంగాణ తరహాలో గొర్రెలు మేకల పెంపకందార్ల రుణాలు ఇస్తామని చెప్పి ఐదేళ్ళు పూర్తయినా ఏ ఒక్కరికీ ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం మాటలు తప్ప ఆచరణలో గొర్రెల కాపరుల సంక్షేమం అభివద్ధి కోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. మరోసారి ఎన్నికల పేరుతో గ్రామాలకు వస్తున్న నాయకులను నిలదీసి అడగాలన్నారు. గ్రామాలలో చెరువులు, కుంటలను సాగర్ జలాలతో నింపి మూగజీవాల దాహార్తిని తీర్చాలని, వలసల నివారణకు చర్యలు వెంటనే తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో దండే బోయిన వెంకటరమణయ్య, శ్రీను, బుర్రా శ్రీరాములు, మానికొండ శ్రీనివాసరావు, కుమ్మరి నరసింహారావు, మధు, దామా వెంకటేశ్వర్లు, బత్తుల గోపి, మూగ నాగేంద్రబాబు పాల్గొన్నారు.


గొర్రెల కాపరుల సమస్యలు తెలుసుకుంటున్న నేతలు

చేనేత కుటుంబం మృతికి..

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

- కడప ఘటనపై సిబిఐతో విచారించాలి
- రౌండ్‌టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి-చీరాల

కడప జిల్లాలో ప్రభుత్వ విధానాల వలన బలైన చేనేత బాధిత కుటుంబం మృతికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పిల్లలమర్రి బాలకష్ణ అన్నారు. కడప జిల్లాలో అధికార పార్టీ నేతల పోకడలు, రెవెన్యూ అధికారుల తీరు కారణంగా మృతిచెందిన చేనేత కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకొని ఘటనకు కారుకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ స్థానిక ఎన్జీవో కార్యాలయంలో బుధవారం చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఆ కమిటీ నాయకులు పి.కొండయ్య అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ భూమిని అక్రమంగా ఆన్‌లైన్ చేయడంపై ప్రశ్నిస్తూ చేనేత కుటుంబం తమ భూమిని తమకు కేటాయించాలని గత రెండు సంవత్సరాలుగా రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా అధికారులు మాత్రం పట్టించుకోలేదన్నారు. రెవెన్యూ అధికారుల తీరుతో విస్తుపోయిన పాల సుబ్బారావు(50) తనకు జరిగిన అన్యాయాన్ని బంధువులకు పలుమార్లు చెప్పుకొని బాధపడినట్లు తెలిసిందన్నారు. పాల సుబ్బారావు, ఆయన భార్య పద్మావతి, కుమార్తె వినయ ఆత్మహత్యకు పాల్పడే అంత పిరికివారు కాదని ఉద్దేశపూర్వకంగానే హత్యను ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని స్థానికులు పలు అనుమానాలు వ్యక్తం చేసినట్లు తెలిపారు. ఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ లెటర్ కూడా గతంలో రాసినదని కోట్ల విలువైన భూమిని కాజేసేందుకే అధికార పార్టీ నేతలు రెవెన్యూ అధికారుల సహకారంతో కుట్ర చేసి ఉంటారని ఆరోపించారు. వాస్తవ విషయాలు పూర్తిగా వెలుగులోకి రావాలంటే తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం ఈ కేసును సిబిఐకి అప్పగించి నిష్పక్షపాతంగా విచారించాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో చదువుకుంటున్న మరో కుమార్తె పేరుపై రూ.మూడు కోట్లు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి విద్య, వైద్యం, ఉపాధి పూర్తి బాధ్యతలు ప్రభుత్వమే తీసుకోవాలని పలు తీర్మానాలు చేశారు. ఘటనకు కారణమైన రెవెన్యూ అధికారులను తక్షణమే సస్పెండ్ చేస్తూ కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జన సమైక్య కార్యదర్శి దేవన వీర నాగేశ్వరరావు, చేనేత నాయకులు మేడా వెంకటరావు, ప్రజాసంఘాల నాయకులు గుమ్మడి ఏసురత్నం, సిఐటియు నాయకులు ఎన్.బాబూరావు, సిపిఐ నాయకులు ఏ.బాబురావు కెవిపిఎస్ నాయకులు జై రాజు, ప్రముఖ ప్రముఖ న్యాయవాది బీసీ ఫెడరేషన్ వ్యవస్థాప కార్యదర్శి మస్తాన్‌రావు, రజక వత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు పి జనార్ధన్, జనసేన నాయకులు శివరాం ప్రసాద్, సమాచార హక్కు చట్టం కార్యకర్త దాసరి ఇమ్మానియేలు, గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం నాయకులు వడ్లమూడి వెంకటేశ్వర్లు, చేనేత నాయకులు ఐవి ప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పి ఏడుకొండలు, కాంగ్రెస్ నాయకులు మనీ, సిలోన్ కాలనీ నాయకులు శివ నాడియన్ సత్తివేలు, అవ్వారు అనీల్, పలు రాజకీయ పార్టీలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



రౌండ్ టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న పిల్లలమర్రి బాలకృష్ణ

పారిశుధ్య కార్యక్రమాల పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

నగరంలోని పలు చోట్ల జరుగుతున్న పారిశుధ్య కార్యక్రమాలను నగరపాలక సంస్థ కమిషనర్ ఎం.జస్వంతరావు బుధవారం ఆక స్మికంగా పరిశీలించారు. ట్రంకురోడ్డు, పెళ్లూ రు, రైల్వేస్టేషన్ రోడ్డు, కొత్తపట్నం బస్టాండ్, తదితర ప్రాంతాలలో జరుగుతున్న పనులను పరిశీలించారు. ఆయా ప్రాంతాలలో దుకాణ యజమానులతో మాట్లాడారు. షాపుల్లో వచ్చే వ్యర్థాలను రోడ్లు, కాల్వల మీద వేయకుండా బుట్టల్లో వేసి చెత్త వాహనాలకు అందించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఎవ రైనా చెత్తను రోడ్ల మీద, కాల్వల్లో వేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని వారికి వివరించారు. ప్రతి రోజూ రోడ్లు, కాల్వలు శుభ్రంగా ఉండేలా చూడాలని పారిశుధ్య విభాగం సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట శానిటరీ సూపర్‌వైజర్ ఎస్.పిచ్చయ్య ఉన్నారు.


పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న కమిషనర్

ఇంటింటా ప్రచారం చేయాలంటే

ముందస్తు అనుమతులు తప్పనిసరి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్‌బాషా

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఇంటింటా ప్రచారం చేయాలంటే ముందస్తు అనుమతులు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్‌బాషా చెప్పారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఆయన సమావేశమయ్యారు. ఎన్నికల ప్రవర్తన నియ మావళి అమలులో ఉన్నందున ఎన్నికల కమి షన్ మార్గదర్శకాలు తప్పనిసరిగా అనుసరిం చాల్సి ఉందని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. అభ్యర్థులు తమ ప్రచారానికి సంబం ధించిన షెడ్యూల్‌ను రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉందన్నారు. జిల్లా స్థాయి నాయకులు జిల్లావ్యాప్తంగా ప్రచారాలు చేయాల్సి ఉంటే జిల్లా ఎన్నికల అధికారి వద్ద దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ప్రచారానికి సంబంధించిన వాహనాలు, హెలికాప్టర్ అను మతులు, ఎయిర్ బెలూన్స్‌కు జిల్లా ఎన్నికల అధికారి అనుమతిస్తారని వివరించారు. నేరుగా లేదా ఆన్‌లైన్‌లో సువిధ యాప్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. నియోజకవర్గ స్థాయిలో ప్రచారాలు, వాటి అనుమతుల కోసం సంబంధిత ఆర్వోలకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. స్టార్ లీడర్లుగా గుర్తింపు పొందిన ప్రముఖ నాయకుల ప్రచారానికి రాష్ట్రస్థాయి ఎన్నికల అధికారి వద్ద అనుమతి పొందాల న్నారు. మే నెల 11 తేదీ వరకు మాత్రమే ప్రచారాలకు అనుమతి ఉంటుందన్నారు. నిబంధనలు సక్రమంగా పాటించడం లేదనే ఫిర్యాదులు అందుతున్నాయని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

పార్లమెంటు, శాసనసభ ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో ఓటర్ల జాబితాలో సవరణలకు గడువు ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రంజిత్ బాషా తెలిపారు. ఫామ్-7 ఫామ్-8లో (సవరణ) తొలగింపులపై దరఖాస్తుల విచారణ ప్రక్రియ ముగిసిందన్నారు. ఇక నుంచి కేవలం ఫామ్-6, ఫామ్-8లో షిఫ్టింగ్ ఆఫ్ రెసిడెన్సీ కింద ఏప్రిల్ 15వ తేదీ లోగా నమోదైన దరఖాస్తులను మాత్రమే విచారిస్తామన్నారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, సిపిఓ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, భాజపా నాయకులు కె.వి.రామకష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, టిడిపి నాయకులు షేక్.మహమ్మద్ గౌస్, సిపిఎం నాయకులు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్‌బాషా